మహాత్మాగాంధీకి ఎస్పీ నివాళులు

విశాలాంధ్ర-కడప : జాతిపిత మహాత్మా గాంధీ 154 వ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చేసిన ఉద్యమాలు, సంస్కరణలు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ వీరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: ఎస్పీ

విశాలాంధ్ర-తొండూరు: పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్పీ సిద్ధార్థ కౌశల్ పోలీసులకు సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన దిశ రిసెప్టన్ సెంటరును సోమవారం ఆయన పరిశీ లించారు. ఆయన రికార్డులను తనిఖీ చేశారు. దొంగత నాలను అరికట్టేందుకు గస్తీ ముమ్మరం చేయాలని ఎస్ఐ హనుమతుకు సూచించారు. అలాగే స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంటు బ్యూరో అధికారుల సమన్వయంతో నాటుసారా ను పూర్తిస్థాయిలో అరికట్టాలను పోలీసులను ఆదేశించా రు. ఆయన వెంట పులివెందుల పోలీస్ సబ్‌డివిజినల్ డీఎస్పీ వినోద్ కుమార్, సీఐ బాలమద్దిలేటి ఉన్నారు.

"సేవ్ జర్నలిజం డే" విజయవంతం

గాంధీ విగ్రహానికి వినితిపత్రం ఇచ్చిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు

విశాలాంధ్ర బ్యూరో -కడప: అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున దేశవ్యాప్తంగా "సేవ్ జర్నలిజం డే" ను పాటిస్తున్నట్లు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు కడప నగరంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న గాంధీ విగ్రహానికి ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీయూ డబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రంలో 'సేవ్ జర్నలిస్ట్ దే' ను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యుజే) రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించా మన్నారు. గత నాలుగు స్నరేళ్ళుగా రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాలేద న్నారు. అడ్డగోలు నిబంధనల కారణంగా అక్రిడిటేషన్ జారీ అరకొరగా జరిగిందని తెలిపారు. దాదాపు పన్నెండు వేలమంది అర్హులైన జర్నలిస్టులు అక్రిడిటేషన్ పొందలేక పోయారని వాపోయారు. హెల్త్ కార్డుల పరిస్తితి కూడా అధ్వాన్నంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదబీమా పథకం పూర్తిగా అటకెక్కిందన్నారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల మంజూ రు కోసం ప్రత్యేక పథకం తీసుకు వస్తానని ముఖ్యమంత్రి మన యూనియన్‌కు ఇచ్చిన హామీ ఒక్క అంగుళం కూడా ముందుకు వెళ్ళలేదన్నారు. కరోనాతో మృతిచెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు 5 లక్షల ఆర్థిక సహాయం జీఓ అమలును నిలిపి వేయడంతో పాటు, దానికి ప్రత్యామ్నాయంగా మెరుగైన సహాయం చేద్దామని అంటూ చెప్పిన ప్రభుత్వ పెద్దలహామీ కూడా అలాగే మూలన పడివుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. జర్నలిస్టులపై పలు జిల్లాల్లో దాడులు జరిగాయి. పైగా జర్నలిస్టులపై అక్రమకేసులు బనాయించారని తెలిపారు. ఈ సమస్యలను పౌరసమాజం దృష్టిలో ఉంచేందుకు, సమస్యల పరిష్కారం కోసం మనం సాగిస్తున్న ఉద్యమానికి పౌరసమాజ మద్దతు కూడగట్టేందుకు అక్టోబర్ 2వ తేదీ "సేవ్ జర్నలిజం దే" కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. అన్నికేంద్రాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు గాంధీజీ విగ్రహానికి వినతిపత్రాల సమ ర్పణ, ర్యాలీలు, నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అక్టోబర్ 2 వ తేదీన జాతీయస్థాయిలో "సేవ్ జర్నలిజం దే" పాటించాలన్న ఐ.జే.యు. ఇచ్చిన పిలుపులో భాగంగానే రాష్ట్రంలో కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. దేశంలో మీడియారంగంలో ఇటీవల చోటుచేసుకున్న పెట్టుబడుల, యాజమాన్యాల మార్పులు, మీడియాపై పెరిగిన ఆధిపత్య కేంద్రీకరణ, ఉద్యోగాలకోత, పని పరిస్థితులలో మార్పులు, తగ్గిపోతున్న సంపాదకస్వేచ్ఛ, వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టంరద్దు, వేజ్ బోర్డురద్దు, ప్రమాదకరంగా తయారైన వృత్తి, పెరుగుతున్న దాడులు, వంటి అంశాలు జర్నలిస్టులను ఆందోళనకు గురి చేస్తున్నాయని ఆయన తెలిపారు. సోషల్ మీడియా విస్తరణ తెచ్చిన కొత్తసవాళ్ళు మన ముందున్నాయన్నారు. ఈ సమస్య లన్నీ పరిష్కారం కావడానికి ముందుగా మీడియాలోని స్థితిగతులను అధ్యయనం చేయడానికి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల భద్రతకు ఒక ప్రత్యేకచట్టం చేయాలని, గతఏడాది కేంద్ర ప్రభుత్వం రద్దుచేసిన వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టాన్ని పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు రైల్వేలో గతంలో ఉన్న ప్రయాణరాయితీని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకు ఐ.జే.యు. "సేవ్ జర్నలిజం దే" పాటించాలని పిలుపు ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కుంటున్న సమస్యలతో పాటు జాతీయస్థాయి డిమాండ్లను కూడా జోడించి సేవ్ జర్నలిజం డే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూ డబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పి.రామసుబ్బారెడ్డి, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు సి. వెంకట్ రెడ్డి, ఐజేయు సభ్యులు రామాంజుల్ రెడ్డి, ఏపీయూడబ్ల్యుజే ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సుబ్బరామయ్య, శ్రీనివాసులు, సర్దార్, ఎలక్ట్రానిక్ మీడియా స్టాఫ్ రిపోర్టర్స్ ఐన్యూస్ శ్రీనివాసులు, బీఆర్‌కే న్యూస్ సురేంద్ర, సీనియర్ జర్నలిస్ట్ సిపి రమేష్, మహా టీవీ శ్రీనాథ్ రెడ్డి, హెచ్‌ఎంటివి. శివ... కెమెరామెన్ సంఘం అధ్యక్షుడు శీను, యూసఫ్, వివిధ పత్రికలు, న్యూస్ చానల్స్ రిపోర్టర్స్, కెమెరామెన్‌లు పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లకు ప్రశంసాపత్రాలు అందజేసిన ఎస్పీ

విశాలాంధ్ర - కడప : బ్రహ్మం గారి మఠం పోలీ స్ స్టేషన్ పరిధిలో బ్రహ్మం సాగర్ - పోరుమామిళ్ల కాలువలో జ్ఞానమ్మ అనే ఓ వృద్ధురాలు ప్రమాదవశాత్తూ పడి నీటి ప్రవాహంలో కొట్టుకుపోతున్న సమాచారంతో వెంటనే స్పందించి రంగంలోకి దిగి కాపాడిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ సోమవారం క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ప్రశంసా పత్రాలు అందచేశారు. ఎస్.పి మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠం పోలీస్ కానిస్టేబుళ్లు ఇ.ఓబులయ్య(పీసీ 2769), బి.నగేష్ (పీసీ 1036)లు సాహసోపేతంగా వ్యవహరించి వృద్ధురాలి ప్రాణాలు కాపాడడం అభినందనీయమన్నారు. స్ఫూర్తిదాయకమైన సేవలు అందించి ప్రజల్లో జిల్లా పోలీస్ శాఖ ఔన్నత్యాన్ని మరింత పెంపొందించారని జిల్లా ఎస్.పి పేర్కొన్నారు. ముమ్ముందు ఇదే స్ఫూర్తి తో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ఆకాంక్షించారు.

"సేవ్ జర్నలిజం దే"

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి కమలా పురం పత్రికా విలేకరులు మరియు ఎలక్ట్రాన్ మీడియా ఏపీయూడబ్ల్యూజే పిలుపుమేరకు "సేవ్ జర్నలిజం దే" పునస్కరించుకొని గాంధీ విగ్రహానికి ఘనంగా పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సీనియర్ పత్రికేయుడు జాషువా బాలస్వామి హుస్సేన్ ఎలక్ట్రాన్ మీడియా శివరామకృష్ణ (సుబ్బు) సుబ్బరాయుడు హరి మస్తాన్ రవి చంద్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైపులైన్ పరిశీలన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి ఆరవ వార్డు క్రాంతి నగర్‌లో పైపుల లీకేజీ కారణంగా నీరు కలుషితం అవుతోందని వచ్చిన ఫిర్యాదులపై ఆ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి అభ్యర్థన మేరకు సోమవారం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, కమీషనర్ పగడాల జగన్నాథ్ ఆ ప్రాంతంలో పరిశీలించారు. లీకేజీలను గుర్తించేందుకు వీలుగా అక్కడక్కడ తవ్వకాలు జరపాల్సి ఉందని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు. అయితే పైపులైన్‌పై ఉన్న ఆక్రమణలను తొలగించాల్సి ఉంది. అవసరమైతే వీటిని తొలగించేందుకు కూడా వెనుకాడబోమని అధికారులు స్పష్టం చేశారు. అలాగే వీరు ఆ ప్రాంతంలో నిల్వ ఉన్న మురుగునీటిని కూడా పరిశీలించారు. పైపుల లీకేజీ కారణంగా ఇక్కడ నీరు నిలుస్తోందని స్థానికులు చైర్మన్ దృష్టికి తెచ్చారు. లీకేజీలకు మరమ్మత్తులు చేయడం ద్వారా సమస్యను పరిష్కరించాలని అధికారులను చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డు కౌన్సిలర్ తుంగా వెంకటరామిరెడ్డితో పాటు మున్సిపల్ ఆర్ఓ. గంగిరెడ్డి పాల్గొన్నారు.

బార్మీ అన్నదానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని రవీంద్ర నగర్ లో రాజ్ ఫంక్షన్ హాల్ లోని కె ఎస్ పర్వ తుల్లా మరియు డాక్టర్ కె ఎస్ అబ్దుల్లా ఆధ్వర్యంలో బార్మి దావతుకు ముఖ్య అతిథిగా ఎలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వివిఎస్ అమీర్ బాబు పాల్గొన్నారు. వి ఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవర్త జన్మదిన మాస శుభ సందర్భంగా ముస్లిం సోదరులందరూ రాష్ట్రంలో అన్నిచోట్ల మార్మీ కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలందరికీ అన్నదానము కార్యక్రమం చేయడం జరుగుతుంది మరియు ఆ అల్లా ఆశీస్సులు అందరికీ ఉండాలని చెప్పి మన రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయువు ఆరోగ్యాలతో ఉండాలని చెప్పి అల్లాను ప్రార్థించ డం జరిగినది అని తెలిపారు. మరియు ఈ మాసంలో ప్రతి ఒక్క ముస్లిం సోదరులు ఈ అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం ఎంతో శుభదాయకం అని చెప్పి ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, 39 వ డివిజన్ ఇంచార్జ్ అరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముడి ఆశయాలు నెరవేర్చాలి

విశాలాంధ్ర-రాజంపేట : గాంధీ మహాత్ముడు కలలుగన్న ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి పౌరుడు సంసిద్ధం కావాలని మాజీ జెడ్పిటిసి యల్లటూరు శివరామరాజు పేర్కొన్నారు. మాజీ డిఆర్డిప రాష్ట్ర అధికారి యల్లటూరు శ్రీనివాసరాజు ఆదేశాల మేరకు జాతిపిత మహాత్మా గాంధీ మరియు లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకొని సోమవా రం శ్రీనివాసరాజు కార్యాలయంలో ఆయన సోదరుడు శివరామరాజు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గురువి గారి వాసు, సుంకేసుల చౌడయ్య, కందుకూరి రాఘవ రాయల్, సాయి, హరీష్, నందు, సుమన్, గోవర్ధన్, సాయి రాజు, వెంకటేష్ రాయల్, హరి, నారాయణ మౌలా, భాస్కర్, రాజా ఆచారి, దర్బార్, వెంకటేష్, సుబ్బు, ఆదినారాయణ, తిరుపాలు, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో ఎన్ఐఏ అధికారుల సోదాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరులో ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వ హించారు. ప్రొద్దుటూరు లో ఆంధ్రజ్యోతి పత్రికా విలేకరి ఇంట్లో ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో రూ.13 లక్షలు నగదుతో పాటు నాలుగు పుస్తకాలను సీజ్ చేశారు. ఈ మొత్తానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపించకపోవడంతో విలేకరిని అతని భార్య పద్మ ను అధికారులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించి అక్కడ విచారించారు. పూర్తి వివరాలు తెలియరాలేదు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎన్ ఐఏ అధికారులు సాయంత్రం వరకు ఉండి విచారణ జరిపారు. గతంలో విప్లవ రచయితల సంఘం లో పనిచేసిన సోమ రవికుమార్ అతని భార్య పద్మ వచ్చిన సమాచారం ప్రకారం వారి ఇంట్లో సోదాలు నిర్వహించిన ఎన్ఐఏ అధికారులు. ఇటీవల సోమ రవి కుమార్ కుటుంబ సభ్యులకు సంబంధించిన భూమి అమ్మిన డబ్బు ఇంట్లో ఉండగా ఎక్కడినుంచి వచ్చిందంటూ అధికారు లు ప్రశ్నించారు. డబ్బును సీజ్ చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చిన అధికారులు. విలేకరులకు సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయిన ఎన్ఐఏ అధికారులు.

గాంధీజీకి వాల్మీకిపురంలో వైసిపి నివాళి.. టీడీపీ నిరసన

విశాలాంధ్ర-పీలేరు :- వాల్మీకిపురం మండలంలో గాంధీ జయంతిని పురస్కరించు కొని వైసీపీ శ్రేణులు నివాళులర్పించగా, తెదేపా శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో బాపు విగ్రహానికి, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి గ్రామాలు పట్టుకొమ్మలన్న బాపూజీ ఆశయాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రతి పంచాయతీలో సచివాలయాలు నెలకొల్పి బాపు ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నారని అన్నారు. మండలంలోని చింతపర్తి పంచాయతీ చారా వాండ్లపల్లిలో సర్పంచ్ మహిత ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు ఆమె తెలిపారు. సత్యమేవ జయతే కార్యక్రమం లో భాగంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వాల్మీకిపురం తేదేపా ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు.

ఇంటి వద్దకే వైద్యం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏఎన్ఎం లు ఎంఎల్‌హెచ్ పిలు నిమగ్నమయ్యారు. పోరుమామిళ్ల పట్టణంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మ కంగా తీసుకున్న ఈ నిర్ణయము ప్రజలకు ఇంటి వద్దకే వైద్యం పట్టణంలో ప్రతి ఇంటి కుటుంబ సభ్యులను ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా అడిగి తెలుసుకుని తగిన విధంగా అన్ని రకాల టెస్టులు చేసి ఇంటి వద్దనే మందులు సప్లై ఏఎన్‌ఎంలు ఎంఎల్‌హెచ్‌పిలు ఎంతో ప్రతిష్ఠాత్మంగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం చామంతి. ఎమ్మెల్యే హెచ్‌పి సుప్రియ, పాల్గొన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా పాదయాత్ర

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నేడు ప్రొద్దుటూరు మండల కన్వీనర్ బోడేల బాబుల్ రెడ్డి, శంకరాపురం నుంచి బొల్లవరంలోని బుడ్డాయ పల్లె దగ్గర ఉండే ఆంజనేయ స్వామి విగ్రహం వరకు పాదయాత్ర చేపట్టి నందున సంఘీభావం తెలిపి పాదయాత్రలో ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఏమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, ఆసం రఘురామి రెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా బిటెక్ రవి దీక్ష

విశాలాంధ్ర-పులివెందుల: మాజీ సీఎం చంద్రబాబు చేపట్టిన సత్యమేయ జయతే దీక్షకు మద్దతగా ఆ పార్టీ బిటెక్ రవి దీక్ష చేపట్టారు. ప్రకటించారు. ఆ మేరకు పులివెందుల పట్టణంలో చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ సోమవారం ఆయన నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. స్కిల్‌డెవలప్‌మెంటు కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న చంద్రబాబు రాజమహేంద్రవరం జైలులోనే సత్యమేవ జయతే పేరిట దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చంద్రబాబుకు మద్దతుగా బిటెక్ రవితో పాటు నాయకులు, కార్యకర్తలు దీక్షలో కూర్చున్నారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని వారు ఆశాభావం వ్యక్తంచేశారు.

నిబంధనలకు విరుద్ధంగా గండి ఈవో నియామకం: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం గండిక్షేత్రం ఈవో నియామకం నిబంధనలకు విరుద్ధంగా చేపట్టారని ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృశాఖ నుంచి ఈవో నియమించాల్సి ఉండగా, ఎంపీడీవో స్థాయి అధికారి నియమిం చడం దారుణమన్నారు. ఇక్కడ కార్యనిర్వహణాధి కారి అధికారిగా కాకుండా ఒక రాజకీయ నాయకు డిగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇక నిత్య అన్నదాన పథకం విషయంలో రోజుకు 200 మందికి భోజనం వడ్డించాల్సి ఉండగా, కేవలం వంద మంది భక్తులకు మాత్రమే వడ్డిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నా రన్నారు. అలాగే ఒక్కో లడ్డు నాణ్యతా ప్రమాణాల ప్రకారం 200గ్రాములు ఉండాలని, అయితే అధికారుల నిర్లక్ష్యం వల్ల కేవలం 170 గ్రాముల మాత్రమే ఉందన్నారు. ఇక ప్రసాదాల కొనుగోలుకు సంబంధించి నెయ్యి, బాదంపప్పు విషయంలో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. ఐక నిత్యదాన అన్నదాన పథకం కోసం దాతలు చెల్లించే లక్షలాది రూపాయలు ఏమైనట్లని ఆయన ప్రశ్నించారు. కోట్లాది రూపాయల నిధులు ఉన్నా శ్రావణం మాసం పేరిట తమకు వసతులు లేవని భక్తులకు మెతుకు కూడా వడ్డించలేదని ఆరోపిం చారు. కాగా ఇటీవల కాలంలో సుమారు మంది రెగ్యులర్ ఉద్యోగులు బదిలీ అయ్యారని, అయితే నెల తిరగక ముందే మళ్లీ వారు యథాస్థానికి చేరుకోవడంలో అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. గండిక్షేత్రంలో చోటు చేసుకున్న అవినీతి, అక్రమాలపై తాము టీడీపీ తరుపున న్యాయస్థానం ఆశ్రయిస్తామని రామగోపాల్‌రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

గాంధీ విగ్రహానికి ఘన నివాళులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రపంచానికి సత్యాగ్రహం మరియు అహింస వంటి పదునైన ఆయుధాలను పరిచయం చేసిన మహానుభావుడు మహాత్మా గాంధీ అని ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి) ప్రధాన ఆచార్యులు డాక్టర్ జి రవీంద్రనాథ్ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం కళాశాలలో ఎన్.సి.సి క్యాడెట్లచే పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తదనంతరం కడప నగరంలోని ఐటిఐ సర్కిల్ నందు గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల అలంకరించి నివాళులు అర్పించడం జరిగింది. ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ నీలయ్య మాట్లాడుతూ మహాత్మ గాంధీ చెప్పినట్లుగా ఈ ప్రపంచంలో నువ్వు చూడాలనుకుంటున్న మార్పు మొదట నీతోనే మొదలవ్వాలని సూక్తిని ప్రతి విద్యార్థి గుర్తుంచుకొని ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ మహేష్ మరియు క్యాడెట్లు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో జర్నలిస్టుల నిరసన

విశాలాంధ్ర - రాజంపేట: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏపీయూ డబ్ల్యూజే నాయకులు అన్నారు. సేవ్ జర్నలిజం నినాదంతో పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి గాంధీ విగ్రహం వద్ద సోమవారం కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలు పరిష్కారంతో పాటు పాత్రికేయులపై జరుగుతున్న దాడులను, దౌర్జన్యాలను, అక్రమ కేసులను అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ జర్నలిస్టు యూనియన్(ఐజేయూ), ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఏపీయూడబ్ల్యూజే) పిలుపుమేరకు "సేవ్ జర్నలిజం" కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే పాత్రికేయులు అప్పారావు, భాస్కర్, సురేష్, కార్తీక్, రాయలు, మందా శివయ్య, దుర్గయ్య, సునీల్, అలీ షేర్, సుబ్బ నరసింహులు, ఏపీయూడబ్ల్యూ జేఎఫ్ నాయకులు గాడి అశోక్ కుమార్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భైరవగుట్ట ఆక్రమణకు యత్నం

-స్థానికుల ఫిర్యాదుతో స్పందించిన తహసిల్దార్

-ఆక్రమణలను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర -సుండుపల్లె: భైరవ గుట్ట ఆక్రమణలను సోమవారం రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని భైరవగుట్టలో ఆక్రమ ణలు జరుగుతున్నాయని స్థానికులు తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డికి సమాచారం తెలియడంతో రెవెన్యూ సిబ్బంది వెళ్లి ఆక్రమణలు అడ్డుకోవడం జరిగింది. ఎటువంటి అనుమతులు లేకుండా ఓ వ్యక్తి రోడ్డు వేసేందుకు తీస్తున్నానని చెప్పినట్లు విఆర్ఓ మహబూబ్ బాషా తెలిపారు.అయితే గుట్టలో ఎటువంటి అనుమతులు ఎవరికి ఇవ్వలేదని ఎలా గుట్ట తవ్వి రోడ్డు వేస్తారని వీఆర్వో అడ్డుకున్నట్లు తెలిపారు.గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోని ఓ వర్గానికి చెందిన వ్యక్తులు గుట్టను ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేశారు.మరో వర్గం వ్యతిరేకించడంతో సుండుపల్లెలో శాంతిభద్రతలకు భంగం కలిగేలా దాడులు కూడా జరిగిన విషయ%శీ% తెలిసిందే అప్పట్లో ఓవర్గంలోని వ్యక్తులపై హత్యాయత్నం కేసులు నమోదు అయ్యాయి. ప్రస్తుతం ఆక్రమణకు ప్రయత్నాలు జరుగుతున్న భైరవగుట్ట ప్రదేశంలో అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు తొలగించారు.

గ్రంథాలయంలో గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి మరియు మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రిల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్య దర్శి అమీరుద్దిన్, మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమ ములో జిల్లా కేంద్ర గ్రంథాల య సిబ్బంది జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయ సిబ్బంది స్థానిక చదువరులు పాల్గొన్నారు.

పోలీసులను అభినందించిన ఎస్పీ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని నరసన్న పల్లె గ్రామానికి చెందిన సోమిరెడ్డి పల్లె జ్ఞానంమ్మను బ్రహ్మ సాగర్ ఎడమ కాలువ కాలు జాతి నీటిలో పడిపోవడంతో ప్రాణాలు రక్షించడంలో బ్రహ్మంగారిమఠం పోలీస్ సేవలు గుర్తించి అభినందనీయం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, వారికి ప్రశ్నస్తు పత్రాన్ని అందజేసి అభినందించారు. పోలీస్ సేవలు కూడా ప్రజలకు ఉపయోగంగా ఉండే విధంగా ఉండాలని వారిని అభినందించారు. సంఘటన సోమవారం ఉదయం 11 గంటలకు నరసన్న పల్లె గ్రామానికి చెం దిన జ్ఞానమ్మ అనే మహిళ కాలుజారి పొరపాటున తెలుగంగ కాలువలో పడి కొట్టుకొని పోతు లింగాల దిన్నెపల్లె వరకు చేరుకోగా అక్కడ గ్రామ ప్రజలు గమనించి మధ్యాహ్నం 3.30 నిమిషాలకు పోలీస్ వారికి సమాచారం అందించగా ఎస్ఐ విద్యా సాగర్ ఆదేశాల మేరకు బ్రహ్మంగారి మఠం పోలీస్ సిబ్బంది అయినా కానిస్టేబుల్స్ నాగేష్ (పిసి 1036), ఓబులయ్య (పిసి2769) ఇరువురు గ్రామ ప్రజల సహ కారంతో జ్ఞానమ్మను ఇరువురు కానిస్టేబుల్ లు చాకచక్యంతో ఆమెను ఒడ్డుకు చేర్చారు. రక్షించిన కానిస్టేబుల్స్‌ను మండల ప్రజలు వారి సేవలను కొనియాడుతున్నారు.

కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-లింగాల: పార్టీకి అండగా ఉంటూ నిత్యం తమ వెంట నడుస్తున్న నాయకులు, కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తామని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హామీనిచ్చారు. లింగాల మండలం పార్నపల్లె సమీపంలోని పెంచికల బసిరెడ్డి రిజర్వాయర్ ఆడిటోరియంలో నాయకులు, కార్యకర్తలతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలను ఆదుకోవాలని సీఎంజగన్ కార్యకర్తల భరోసా కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. నాయకులు, కార్యకర్తల వ్యక్తిగత సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం: ఐటా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ (ఐటా) జిల్లా శాఖ తరపున, జిల్లాలో ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెస్తూ అంకితభావంతో పని చేస్తూ ఆదర్శవంతంగా ఉంటున్న 13 ఉపాధ్యాయులను సెలెక్ట్ చేసి వారిని, ఈరోజు స్థానిక బెల్లంమండి వీధిలోని మద్రస జెహరా లోని కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష, ఐటా జాతీయ ప్రధానకార్యదర్శి మీర్ ముంతాజ్ అలీచే ఘనంగా సన్మానించి ఐడియల్ టీచర్ అవార్డు ప్రదానం చేయడం జరిగినది. అంజాద్‌బాష మాట్లాడుతూ అవార్డులను ఆశించకుండా ఆదర్శవంతంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఐటాయే సెలెక్ట్ చేసి సన్మానించడం గొప్ప విషయం అన్నారు. భావి పౌరులను తయారు చేసే ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ ఆదర్శవంతంగానే ఉండాలని తెలియజేసినారు. ప్రస్తుతం సెప్టెంబర్ 24వ తేదీ నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు నేషనల్ ఎడ్యుకేషనల్ క్యాంపెయిన్ పేరిట ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులలో సమాజం పట్ల బాధ్యత పెంపొం దించడానికి ఒక ఉద్యమాన్ని నడుపుతున్నదని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఐటా జాతీయ ప్రధాన కార్యదర్శి మీరు ముంతాజ్ అలీ, ఐటా జాతీయ కార్యదర్శి షాకీర్ హుస్సేన్ , ఐటా జిల్లా అధ్యక్షులు యస్.నజీర్ బాష, ఐట జిల్లా గౌరవ అధ్యక్షులు మౌలానా గౌస్ మొహిద్దిన్ నిజామీ జిల్లా కార్యదర్శి అబ్బాస్ అలీ రాష్ట్ర ట్రెజరర్ శ్రీ ఫయాజుర్ రెహమాన్ జే.ఐ.హెచ్. అధ్యక్షులు శ్రీ ఖాదర్ వలీ గారు మరియు జిల్లా నలుమూలల నుండి హాజరైనటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

గాంధీ అడుగుజాడలు స్ఫూర్తిదాయకం: డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జాతిపిత మహాత్మా గాంధీ అడుగు జాడలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకం, తీయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాషా, నగర మేయర్ కే సురేష్ బాబులు సంయుక్తంగా పేర్కొన్నారు. సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతిని పురస్కరించుకొని స్థానిక దిశ పోలీస్ స్టేషన్ వద్ద, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలలో గాంధీ విగ్రహానికి ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాషా, నగర మేయర్ కే సురేష్ బాబులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి ఉత్సవాలు భారత దేశ వ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా కూడా ఎక్కడైతే భారతీయులు ఉన్నారో ఆయా ప్రాంతాల్లో జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులు అర్పించడం జరుగుతోందన్నారు. మన భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందంటే భారతదేశంలో 135 కోట్ల మంది జనాభా స్వేచ్ఛాయుత వాతావరణంలో గాలిని పీల్చుకుంటూ జీవనం సాగిస్తున్నారంటే ఆ ఘనత ఆ మహాత్మా గాంధీ కె దక్కుతుందని అన్నారు. నగర మేయర్ కె. సురేష్ బాబు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని దేశ వ్యాప్తంగా కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా జరుపుకోవడం జరుగు తోందని ఆయన మహోన్నత వ్యక్తి అని అన్నారు. స్థానిక దిశ పోలీస్ స్టేషన్ సమీపంలోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, కార్పొరేటర్లు, నాయకులు, నాయకురాళ్లు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి నివాళులు

విశాలాంధ్ర వల్లూరు : సత్యం, అహింస అనే ఆయుధాలతో యుద్ధం చేయడం ఎలాగో ప్రపంచ మానవాళికి ఆచరించి చూపిన మహాత్ముడు మన గాంధీజీ అని యాదవ్ శేషగిరి మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ వంకదారి ఆంజనేయులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వల్లూరు గాంధీ సెంటర్లో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాపూజీ జయంతి సందర్భంగా మహాత్మున్ని స్మరించుకుంటూ మనస్ఫూర్తిగా అంజలి ఘటిస్తున్నాన్ని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో గుర్రంపాటి విశ్వనాథరెడ్డి , డి.భాస్కర్ రెడ్డి, క్రిష్టప్ప పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కొండాపురం: జాతిపిత మహాత్మ గాంధీ 154 జయంతి సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, రైతు సంఘం మండల అధ్యక్షులు జయంత్ ల ఆధ్వర్యంలో కొండాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న గాంధీజీ విగ్రహం నకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. శాంతియుతంగా నిరసన తెలియచేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలతో కూడిన వినతిపత్రం ను గాంధీజీ విగ్రహం వద్ద ఉంచడం జరిగిందని దీనితో నైనా అధికారుల మనసు మార్చి ప్రజాసమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, ప్రకాష్, నవీన్ పాల్గొన్నారు.

జాతిపితకు ఘన నివాళి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు సమర్పించి ఘన నివాళులర్పించారు. అలాగే వైసీపీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి ఆర్టీపీపీలో వెల్ఫేర్ ఆఫీసర్ ఛార్లెస్ ఆధ్వర్యంలో జాతిపితకు ఘన నివాళులు అందాయి. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ పగడాల జగన్నాథ్, ఆర్ఓ గంగిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, కౌన్సిలర్లు తుంగా వెంకట రామిరెడ్డి, నాగిరెడ్డి, ఆర్ఎస్ షాహీద్, మోపూరి ప్రశాంత్, ఎర్రంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, శివ, కోప్షన్ సభ్యులు చిన్నసేత్, సున్నపు రాళ్లపల్లె సహకార పరపతి సంఘం అధ్యక్షులు రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో గాంధీకి నివాళులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు : సీపీఐ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సదర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి రామయ్య, ఏరియా కార్యదర్శి పి సుబ్బరాయుడులు మాట్లాడుతూ గాంధీ జయంతి నాడు కూడా రాష్ట్ర ప్రభుత్వం 144 సెక్షన్ విధించిందంటే ఈ ప్రభుత్వం మహాత్ముని ఆశయాలను ఏమేరకు తీసుకుపోతారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. గాంధీని స్వచ్ఛ భారత్,స్వచ్ఛ సర్వేక్షన్ పేరుతో సులభ్ కాంప్లెక్స్‌ల గోడలపై ముద్రించడానికే మోడీ ప్రభుత్వం పరిమితమైంది తప్ప ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి షరీఫ్ సమితి సభ్యులు మచ్చా శ్రీను,చంద్రశేఖర్, యోసాబ్,ప్రమీల, సుజాత, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు సందీప్,సహాయ కార్యదర్శి దస్తగిరి పాల్గొన్నారు.

బాబుకి తోడుగా మేము సైతం అంటూ రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గెట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వద్ద మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసనగా గాంధీ జయంతి పునస్కరించుకొని సత్యమేవ జయతే అంటూ శాంతియుత రిలే నిరాహార దీక్ష చేస్తున్న తెలుగుదేశం భువనేశ్వరి,బ్రాహ్మణిదీక్ష వారికి సంఘీభావం తెలియజేయడంలో భాగంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడుపుత్తా నరసింహా రెడ్డి సతీమణి సరళమ్మ బాబుకి తోడుగా మేము సైతం అంటూ రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షకు సంఘీభావం తెలిపేందుకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడుపుత్తా నరసింహా రెడ్డి హాజరయ్యారు. అంతకముందే రిలే నిరాహార దీక్షా శిబిరంలో మహాత్మా గాంధీ జయంతిని పునస్కరించుకొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

దేశ సమైక్యత, సమగ్రతకు...

మరోమారు పోరాటానికి సిద్ధం కావాలి

బీజేపీని గద్దె దించకపోతే గాంధీ స్థానంలో గాడ్సే విగ్రహం : సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : దేవుని పేరుతో, దేశభక్తి పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతున్న బిజెపిని గద్దె దించేందుకు దేశ అమైఖ్యత,సమగ్రత కోసం పోరాటం చేయడమే గాందీకి ఘనమైన నివాళి అని గాంధీ జయంతిని పురష్కరించుకుని సోమవారం స్థానిక ఒన్ టౌన్ సర్కిల్ లోని గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అహింసా వాదంతో భారత జాతిని ఏకతాటిపైకి తెచ్చిన జాతిపిత గాంధీజీ అన్నారు. దేశ స్వాతంత్ర్యంలో ఎలాంటి పాత్ర లేని, బ్రిటీష్ వారి తొత్తులుగా వ్యాహరించి గాంధీని పొట్టన పెట్టుకున్న గాడ్సే వారసులు గాంధీ జయంతి నిర్వహిస్తూ దేశభక్తి గురించి మాట్లాడటం విచారకరమన్నారు. తొమ్మిది సంవత్సరాల బిజెపి పాలనలో ప్రజలు, ప్రజా సమస్యలు పక్కకు నెట్టి సంపదనంతా కొంతమంది బిజెపి పెంపుడు కంపెనీలకు కట్టబెట్టి సంపద సృష్టిలో భాగస్వామ్య మౌతున్న శ్రామికవర్గాన్ని దోపిడీ చేస్తున్నదన్నారు. ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతూ కులం పేరుతో, మతం పేరుతో, దేవుడు పేరుతో, దేశభక్తి పేరుతో తినే తిండిపైన, కట్టుకునే బట్టపైన ఆంక్షలు విధించి ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతున్న బిజెపిని గద్దె దించకపోతే రానున్న రోజుల్లో రాజ్యాంగాన్ని మార్చి ఒకే దేశం, ఒకేమతం, ఒకే నోటు, ఒకే ఎన్నిక, ఒకే పార్టీ అనే ఆలోచన అమలు చేసే ప్రమాదమున్నదన్నారు. ఇండియా కూటమి అని పేరు పెట్టినందుకు ఇండియా పేరునే తీసేసిన నిరంకుశ ఫాసిస్టు బిజెపి గాంధీ పేరుతో ఎవరైనా మాట్లాడితే గాంధీ విగ్రహ స్తానంలో గాడ్సే విగ్రహం పెట్టే ప్రమాదం లేకపోలేదన్నారు. చరిత్ర, పరిణామ సిద్ధాంతం పాఠ్యాంశాలను కూడా తొలగించి అశాస్త్రీయ పాఠ్యాంశాలను తొలగించి ప్రజలెవరూ ప్రశ్నించడం, నిలదీయడం, నిరసన తెలపడం నేరమనే నియంతృత్వ పాలకుల పాలనకు చరమగీతం పాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.బషీరున్నిసా,సి సుబ్రమణ్యం, కే.సి బాదుల్లా, ఎస్.కే మైనుద్దిన్, ఆర్ బాబు, సంజీవ్, నాగార్జున, తేజ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు వితరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని ప్రకాశ్‌నగర్ కాలనీలో వర్షాల ధాటికి ఇటీవల అప్పిగాళ్ల కిట్టయ్య అనే వ్యక్తి నివాస గృహం కూలిపోయిన సంగతి తెలిసిందే. సోమవారం వార్డు కౌన్సిలర్ మోపూరి ప్రశాంత్ సౌజన్యంతో సమకూర్చిన నిత్యావసర వస్తువులను మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కిట్టయ్యకు ప్రభుత్వ పక్షాన శాశ్వత గృహం మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రెవెన్యూ అధికారులను సంప్రదించి ప్రభుత్వం ద్వారా సాయం అందేలా చూడాలని ప్రశాంత్‌కు చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్, ఆర్ఓ గంగిరెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ ఆర్ఎస్ షాహీద్‌తో పాటు స్థానిక నాయకులు ఓబయ్య, వెంకటేష్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యత అలవరచుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యత అలవరచుకోవా లని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్పలు పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్సీ వసతి గృహంలో సోమవారం జున్నుపాల వినోద్‌కుమార్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో హైదరా బాద్ వైఎంసి సమస్త జున్నుపాల బాలస్వామి పొందరు మేజేజింగ్ సమక్షంలో వారు సుమారు 300 మంది విద్యార్థులకు దస్తులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేసింద న్నారు. అలాగే విద్యకు పేదరికం అడ్డుకాకూడదనే ఉద్దేశంతో విద్యార్థుల సంక్షే మం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. నాడు-నేడు కార్యక్ర మం ద్వారా అన్ని పాఠశాలలు సరికొత్త రూపాంతరం చెందాయని తెలిపారు. అంతకు ముందు మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యు రామాంజనేయులు, సంక్షేమాధికారి విక్టర్, వ్రపసాద్, గణేష్, బాబు, కడప జీవన్‌కళాశాల డైరెక్టరు ఐజాక్ రాజారత్నం, హైజాక్ పద్మాకర్, నల్ల శ్రీనివాసులు, పాల్గొన్నారు.

సేవ్ జర్నలిజం డే అంటూ గాంధీజీకి వినతి

విశాలాంధ్ర - మైదుకూరు : గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా "సేవ్ జర్నలిజం డే "ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు)పిలుపుమేరకు మైదుకూరు నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షు డు కరెడ్ల కృష్ణ, గౌరవ సలహాదారులు కసెట్టి చంద్రమోహన్, బొమ్మిశెట్టి మోహన్ ఆధ్వర్యంలో కాజీపేట పట్టణంలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కరెడ్ల కృష్ణ మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గం పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకు లు చొక్కం ప్రసాద్, వర కుమార్, జయ చంద్రారెడ్డి, యపరాల ప్రసాద్, శ్రీనివాసులు రెడ్డి, రంజిత్ కుమార్,సునీల్ కుమార్, సురేష్ , బొర్రా శివరాం రెడ్డి, ధనరాజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

20వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర - మైదుకూరు : తెదేపా కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు మైదుకూరు నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జ్ మరియు టిటిడి మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు నిరసనగా మన మచ్చ లేని చంద్రుడు, సైకో జగన్ కుట్ర నుండి బయటపడి సైకో ప్రభుత్వం ధమనకాండ నుండి జనం లోకి వెళ్లి జనాల్ని చైతన్యం చేయడం కోసం సాగే రిలే నిరాహార దీక్ష ఈ 20వ రోజు న రిలే నిరాహార దీక్ష చేస్తున్న మైదుకూరు నియోజకవర్గ టీడీపీ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కౌన్సిలర్లు, సర్పంచులు, క్లస్టర్ ఇంఛార్జిలు, యూనిట్ ఇంచార్జ్లు, బూత్ ఇంచార్జ్లు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, రాష్ట్ర , జిల్లా స్థాయి నాయకులు,సీనియర్ తెదేపా నాయకులు,పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్దవటంలో ఏకుల రాజేశ్వరిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర- సిద్దవటం: మండల కేంద్రమైన సిద్దవటంలో సోమవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏకుల రాజేశ్వరిరెడ్డి పుట్టినరోజు వేడుకులు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె కెక్ కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సిద్దవటం మండలం లోని ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా, అభిమానుల ఆధ్వర్యంలో ఈ పుట్టిన రోజు వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆమెకు మీడియా మిత్రులు, అభిమానులు శాలువాలు కప్పి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా వారు రవిశంకర్, శ్రీనివాసులు, బి.సి.వెంకటసుబ్బయ్య, రాంబాబు, శ్రీనివాసులరెడ్డి, మస్తాన్, అక్రం, ఆమె అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి

విశాలాంధ్ర - కమలాపురం : నగర పంచాయతీలో. గ్రేడర్ వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ వేడుకలను నిర్వహించారు.మహాత్మా గాంధీ జయంతి పునస్కరించుకొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రేడర్ వాసవి క్లబ్ ఆర్యవైశ్యులందరూ మాట్లాడుతూ మహాత్మ గాంధీ ఆనాడు ఎన్నో కష్టం ఎదుర్కొని స్వతంత్రం వచ్చే వరకు ఎంతో కష్టపడ్డారని తెలిపారు. అనంతరంశ్రీ వాసవి కన్యకా పరశ్వరి ఆధారంలో నగర పంచాయతీ కార్యాలయంలోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి వేసి ఘనంగా నివాళులు అర్పించారు మహాత్మా గాంధీకి జై అనే నినాదాలు చేశారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్ జాతిపిత మహాత్మా గాంధీ జన్మదిన వేడుక నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రె స్ నాయకులు మరియు కార్యకర్తలు బుడిగి శ్రీను, మహబూబ్ బాషా, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సలీం, ముజాహిద్, సోహెల్, ఫర్మాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తరలింపును సహించం

ఇల్లూరులో స్థానికుల ఆందోళన- మొహరించిన పోలీసులు- అధికారుల ఆదేశాలే శిరోధార్యం

విశాలాంధ్ర-యర్రగుంట్ల: మండల పరిధిలోని ఇల్లూరు గ్రామ సమీపంలో గల పెన్నానది నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తే సహించే ప్రసక్తి లేదని ఆ గ్రామానికి చెందిన వైసీపీ నేత దస్తగిరి రెడ్డి తేల్చిచెప్పారు. జై ప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ ఇప్పటికే అనుమతులకు మించి ఇసుకను రవాణా చేసిన ఉదంతాన్ని ఆయన గుర్తుచేస్తున్నారు. ఆదివారం ఇసుక తరలింపు ప్రయత్నాల ను అడ్డుకున్న పలువురు గ్రామస్తులు తిరిగి సోమవారం కూడా సదరు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఇసుక క్వారీ వద్దకు పెద్ద సంఖ్యలో పోలీసులు చేరుకున్నారు. సదరు సంస్థ ప్రతినిధులు ఇసుక రవాణాకు వీలుగా జేసీబీ యం త్రాన్ని క్వారీ వద్దకు చేర్చింది. సంస్థకు 7500 క్యూబిక్ మీటర్ల ఇసుక తరలింపుకు అనుమతులు ఉండగా అయితే సదరు సంస్థ ఇప్పటికే అంతకు మించి మరో 250 క్యూబిక్ మీటర్ల ఇసుకను రవాణా చేసిందని పలువురు గ్రామస్తులు చెబుతున్నారు. పోలీసులు మాత్రం ఉన్నతాధి,కారుల ఆదేశాలే తమకు శిరోధార్యమని స్పష్టం చేస్తున్నారు. క్వారీ ప్రాంతానికి పోలీసులు చేరుకోగానే మహిళలు పెద్ద సంఖ్య లో ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠా యించడం గమనార్హం. ఇసుకను ఇష్టానుసారం తవ్వితే తమకు మంచినీరు సైతం లభ్యం కాదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక రవాణాతో భూగర్భ జలాలు ఇంకి పోయి తాగు, సాగు నీటి బోర్లు ఎండిపోయే ప్రమాదం నెలకొంటుందని గుర్తు చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇసుక అనుమ తుల పై క్షేత్రస్థాయి పరిశీలన చేసి అక్రమరవాణాకు ఆస్కారం లేకుండా చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

పోలీసు బందోబస్తు మధ్య ఇసుక రవాణా: ఇల్లూరు గ్రామస్తుల నిరసనల మధ్య కూడా పోలీసు బందోబస్తుతో సదరు సంస్థ ఇసుక రవాణాను కొనసాగిస్తోంది. సంస్థకు అనుమతులు ఉన్న కారణంగా ఈ వ్యవహారం కొనసాగుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే ఇసుక రవాణా కొనసాగుతున్నట్లు వారు అంటున్నారు. బందోబస్తులో సీఐ నరేష్‌బాబుతో పాటు ఎస్ఐలు సంజీవరెడ్డి, గోపీనాథరెడ్డి, కృష్ణంరాజు నాయక్, యోగేంద్ర, పోలీసు సిబ్బంది ఉన్నారు.

మరపురాని మహోన్నత మానవతామూర్తి గాంధీజీ

విశాలాంధ్ర-పులివెందుల: మరపురాన మహోన్నత మానవతా మూర్తి జాతి పిత మహాత్మా గాంధీ అని పలువురు వక్తలు శ్లాఘిం చారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గాంధీజి , అలాగే భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రిల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ, శాస్త్రిల చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళు అర్పించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమంపై విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు.

జెఎన్‌టియులో: స్థానిక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పిం చారు. పతి విద్యార్థి మహాత్ముడి ఆశయ సాధనకు అంకిత మవ్వాలని కోరారు.

మార్కెట్‌యార్డులో: స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డు కార్యాలయంలో సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో వారి చిత్ర పటాలకు ఘన నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలని చిన్నప్ప కోరారు.

ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో: స్థానిక ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాలలో సోమవారం ఆ కళాశాల అసిసియేట్ డీన్ ఎస్ ఎమ్ బేగ్ ఆధ్వర్యంలో జాతిపిత గాంధీ 154వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేట్ గాంధీ పోరాట పటిమను ఆయన విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఏడుకొండలు, రాజేష్, అరుణ, నజ్మా, నివేదిత, సాయిశ్రీనివాస్, ప్రవీణ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

తొండూరులో: తొండూరులో డిస్ట్రిక్ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యు లు పైడిపల్లి కిశోర్ ఆధ్వ ర్యంలో సోమవారం మహా త్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అన్ని కులాలు మతలు ఒక్కటే అని చాటిన గాంధీజీ సేవలు చిరస్మరణీయమన్నార. కార్యక్రమంలో సభ్యులు మోహన్, బాషా, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో: స్థానిక కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో సోమవారం మహాత్మా గాంధీజీ, అలాగే భారత మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలను ఆపార్టీ ఇన్‌చార్జి వేలూరు శ్రీని వాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తిరుపల్‌రెడ్డి, మహేంద్ర, రమేష్ పాల్గొన్నారు.

వేంపల్లెలో: వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో సోమ వారం పీసీసీ మీడియా చైర్మ న్ తులసి రెడ్డి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ, అలాగే భారత మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రీ జయంతి వేడుకలను ఘనం గా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే భారత దేశానికి లాల్‌బహదూర్ శాస్త్రి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, నరసింహా రెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, బద్రి, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ మార్గం- ఎందరికో ఆదర్శనీయం

విశాలాంధ్ర-చెన్నూరు : మహాత్మా గాంధీజి మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరిం చాలని ఆయన చూపిన మార్గంలో పయనిం చాలని, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జిఎన్ భాస్కర్ రెడ్డిలు అన్నారు. సోమవారం వారు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సాధక్ అలీ, చంద్ర, వైయస్సార్ సిపి నాయకులు టిఎన్ చంద్రారెడ్డి, శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

ప్రతి ఒక్కరూ గాంధీజీ అడుగు జాడల్లో నడవాలి

విశాలాంధ్ర-గాలివీడు: ప్రతి ఒక్కరూ గాంధీజీ అడుగు జాడల్లో నడవాలని అన్నమయ్య జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రము లోని యస్.సి. బాలుర ప్రభుత్వ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. అనంతరం బాలుర వసతి గృహం లో గాంధీజీ 154 జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతం త్ర్యం సాధించిన నాయకులలో గాంధీజీ పాత్ర అమోగమని ,సత్యం,అహింస, ఆయన ఆయుధాలు అన్నారు. వసతి గృహం లో పరిసర ప్రాంతాలను పరిశీలించారు.

మీట్స్ కళాశాలలో గాంధీ జయంతి

విశాలాంధ్ర -మదనపల్లి : మదనపల్లి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి గాంధీ జయంతి వేడుకల ను ఘనంగా జరుపుకున్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మహాత్మ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. గాంధీ జయంతి నేపథ్యంలో.. మన జాతిపిత ఆచరించిన సిద్ధాంతాల గురించి మననం చేసుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. కార్యక్రమం లో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

బాపూజీ బాట అనుసరణీయం

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్ : బాపూజీ బాట అనుసరణీ యమని మండల విద్యాశాఖ అధికారి 2 పి.రాజగోపాల్ అన్నారు. సోమవారం ఉదయం గాంధీజీ జయంతి ని పురస్కరించుకుని స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ చూపిన బాటలో నడిచి ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించాలన్నారు.ఈ కార్యక్రమంలో యామిగాని పల్లి హెడ్మాస్టర్ రామా ఉపాధ్యాయులు ముబారక్ బాష ఫణీంద్ర స్వామి మహమ్మద్ ఖాన్ నాగరాజ నాయక్ వ్యాయా మోపాధ్యాయులు అన్సర్ బాష కరుణానిధి పాల్గొన్నారు.

అరాచక ప్రభుత్వాన్ని సాగ నంపాల్సిందే

విశాలాంధ్ర -మదనపల్లి: అరాచక అక్రమ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిందేనని రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం ఆయన మదనపల్లెలో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ రింగ్ రోడ్డు వేయకపోతే అలైన్మెంట్ ఎలా మారుతుందని ప్రశ్నిం చారు. వైకాపాప్రభుత్వం ప్రతిపక్షాలపై పూర్తిగా కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తుందని మండిపడ్డారు. చేయని తప్పుకు తప్పుడు కేసులతో ప్రజలను మభ్యపెట్టలేరని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపేం దుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో తెలుగు దేశంపార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శివ శంకర్ కార్యనిర్వాహ కార్యదర్శి కృష్ణంరాజు యాదవ్ డాక్టర్ శివ తదితరులు పాల్గొన్నారు .

మహాత్ముని సేవలు మరువలేనివి

విశాలాంధ్ర -రామసముద్రం: జాతిపిత మహాత్మా గాంధీ సేవలు మరువలేనివని తహసిల్దార్ దైవరాజన్ ఎస్సై చంద్ర శేఖర్ ఎంపీడీవో నారాయణస్వామి లో తెలిపారు మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ సచివాలయా లలోనూ సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. స్థానిక బజారు చెందిన ఆర్యవైశ్య సంఘం మహిళలు నాయకులు మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి పురవీధులలో ఊరేగింపుగా తిరిగారు. మహాత్ముని అడుగు జాడల్లో నడవాలని అహింసే ఆయుధంగా చేసుకోవా లని ఆయన ఎప్పటికీ ప్రపంచానికి మహాత్ముడేనని కొనియాడారు.

జనసేన ఆధ్వర్యంలో జాతిపితకు నివాళి

విశాలాంధ్ర-రాజంపేట : సోమవారం జనసేన పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు రాజంపేట జనసేన పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ 154 వా జయంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి మరియు పార్లమెంట్ ఇంచార్జి సయ్యద్ ముకరం చాన్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన గావించి భక్తిశ్రద్ధలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జన సేన వీర మహిళ జడ్డా శిరీష, జనసేన నాయకులు భాస్కర పంతు లు, కత్తి సుబ్బరాయుడు, గురువుగారు వాసు, ఈశ్వర్ ,వెంకటయ్య, ఆచారి, చౌడయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు ,రాఘవ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జాతిపితకు నివాళులర్పించిన చమర్తి

విశాలాంధ్ర-రాజంపేట : జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద టిడిపి సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు జాతిపిత విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు పాత్రికేయులతో మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

అరాచక నియంత పాలనను అంతం చేస్తాం :టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: అరాచక నియంత వైసిపి పాలన ను అంతం చేస్తాం అని టీడీపీ నాయకులు హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు అధ్వర్యంలో చేపట్టిన రిలేనిరాహార దీక్షలు సోమవారానికి 20 వ రోజుకు చేరుకున్నాయి.నల్ల రిబ్బన్ కట్టుకుని వినూత్న శైలిలో తీవ్ర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ అవినీతికి నీతికి మధ్య జరుగుతున్న మహాసంగ్రామం అన్నారు.సుప్రీం కోర్టులో అద్భుతమైన తీర్పు రాబోతుందన్నారు. క్షత్రియుల అధ్వర్యంలో రిలేనిరాహార దీక్షలు కొనసాగాయి. మాచినేని విశ్వేశ్వరనాయుడు, సూరపురాజు సుబ్బరాజు, జిజెఆర్, పులెల రమేష్ బాబు, కమతం నాగరాజు, గంగరాజు వెంకటేశ్వరరాజు, సంగరాజు రవి కుమార్ రాజు, నాయుడోరి రమణ, పెరుగు కిష్టయ్య నాయుడు, సయ్యద్ మెహతాజ్ బేగం, బాలు ఇందిరమ్మ, కటకం సునీత, దుద్యాల అనితదీప్తి, యర్రగుండ్ల జయ ప్రకాష్, మద్దిన గిరినాయుడు,గాంధి నాయుడు, విజయభాస్కర్ రాజు, కొమ్మా శివ, పందేటి వెంకటరామరాజుడి కృష్ణంరాజు,తేజ, ధనుంజయరాజు, అకేపాటి సుకుమార్ రెడ్డి, సయ్యద్ మహమ్మద్ జిక్రి, మందా సురేష్ నాయుడు రిలేనిరాహారదీక్షలలో కూర్చోని వైసిపి పైకి విమర్శనాస్త్రాలు సంధించారు.

మహత్మ గాంధీకి ఘన నివాళులు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: బ్రిటి ష్ వారితో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహత్మ గాంధీ 154 వ జయంతి సంద ర్భంగా సోమవారం ఉదయం టోల్ గేట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, సిహెచ్ రమేష్ బాబు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బి.రామమోహన్, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, వారి స్టాఫ్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, సి.నాగమ్మ,మోడి శివయ్య, డి.నాగేశ్వరరావు, రోజమ్మ, పల్లం గంగయ్య, సిపిఎం నాయకులు సి హెచ్ చంద్రశేఖర్,పందికాళ్ల మణి,సుబ్బ రామయ్య,యానాదయ్య, టిడిపి నాయకులు బత్యాల చంగల్ రాయులు, కట్టా గుండయ్యనాయుడు, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, సయ్యద్ మెహతాజ్ బేగం, మహమ్మద్ జిక్రి, గౌనూతల ప్రభాకర్, పొన్నురంగన్ గౌడ్, మారెళ్ల రామకృష్ణ,మందా సురేష్, గంగరాజు వెంకటేశ్వరరాజు, మలిశెట్టి మురళీధర్ గౌడ్, సూరపురాజు సుబ్బరాజు, సంగరాజు రవికుమార్ రాజు, సురేష్ వర్మ, అద్దెపల్లి దామోదర్ రాజు, గ్రంధాలయంలో సామాజిక సేవా కార్యకర్త మందపాటి శంకరయ్య, లైబ్రేరియన్ మండల శ్రీనివాసులు,వాసవి క్లబ్ వారు, తదితరులు గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వాసవి క్లబ్ అధ్వర్యంలో ప్రభుత్వ వైద్య శాలలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంచి పెట్టి మానవత్వాన్ని చాటుకున్నారు.

డిల్లీలో చేపట్టిన నిరాహార దీక్షలో కస్తూరి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగు దేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు గాంధీజీ జయంతి రోజున సోమ వారం ఉదయం డిల్లీలో చేపట్టినటు వం టి సత్యమేవ జయతే నిరాహార దీక్షలో రైల్వేకోడూరు టిడిపి నియోజకవర్గ ఇన్చా ర్జి డైనమిక్ లీడర్ కస్తూరి విశ్వనాథనాయుడు కూర్చున్నారు.

ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో గాంధీజీకి నివాళులు

విశాలాంధ్ర -రాజంపేట: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం రాజంపేట పట్ట ణంలోని గాంధీ విగ్రహం వద్ద శ్రీ వాసవి సహృదయ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు రాజ శరత్ బాబు ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర బాబు మాట్లాడుతూ అక్టోబర్ 2 తేదీ సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో పోరాడి, కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యంని అందించిన జాతిపిత మహాత్మగాంధీ అని అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా మధ్యాహ్నం రాజంపేట పరిసర ప్రాంతాల్లో ఉన్న పేద వాళ్ళకు భోజనం ప్యాకెట్లను అందజేయడం జరుగుతుందన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో : రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి మరియు మాజీ ప్రధాన మంత్రి భారతరత్న లాల్ బహుదూర్ శాస్త్రి ల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పుష్పాంజల సమర్పించి ఘనంగా నివాళులర్పించడం జరిగిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల పార్లమెంట్ జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జెకె నాగరాజు, పట్టణ కార్యదర్శి పి రమణ, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు తోట నగేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సూర్యచంద్ర, బిజెపి ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదెల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

షాజహాన్ బాషా ఆధ్వర్యంలో నిరసన నిరాహార దీక్ష

విశాలాంధ్ర- మదనపల్లి: మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా కార్యాలయం లో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట్ కు నిరసనగా నిరాహార దీక్ష చేస్తున్న టిడిపి నాయకులకు సంఘీభావం తెలపడానికి జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారాపు రాందాస్ చౌదరి గారి ఆధ్వర్యంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవనిగడ్డ లో నాలుగో విడత వారాహి యాత్రలో మా నాయకుడు పవన్ కళ్యాణ్ స్పష్టంగా చెప్పారు. జగన్మోహన్ రెడ్డి కి ధైర్యం కాదు పిచ్చ ఉందని రాబోయే ఎన్నికల కురుక్షేత్ర సంగ్రామంలో జనసేన, టీడీపీ నాయకులు పాండవులు, వైసీపీ వాళ్ళు కౌరవులు అని జనసేన టీడీపీ సంయుక్త ప్రభుత్వంని స్థాపించాబోతున్నామని సైకో ప్రభుతాన్ని కూలదోస్తాం అని నిస్పష్టమైన సంకేతాలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం,రాష్ట్ర చేనేత ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, రెడ్డెమ్మ,మోహన్ కృష్ణ,అర్జున,చంద్రశేఖర, జంగాల గౌత మ్, జయ,శంకర,జనార్దన్,విజయ్ కుమార్,గంగులప్ప టీడీపీ, జనసేన కార్యకర్తలు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు సంఘీభావంగా నిరాహార దీక్షలు

విశాలాంధ్ర -బి.కొత్తకోట : చంద్రబాబు అక్రమన అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం ఆ పార్టీ శ్రేణులు చంద్రబాబు నాయుడు సంఘీభావంగా నియోజకవర్గ ఇన్చార్జ్ శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు సత్యమేవ జయతే దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపినాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబునాయుడుపై కక్ష సాధింపుతో అక్రమ కేసులు బదలాయించి జైలు వేయించారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు గురువారెడ్డి టౌన్ అధ్యక్షులు బంగారు వెంకటరమణ క్లస్టర్ ఇంచార్జ్ కనకంటి ప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండి మస్తాన్ మాజీ మండల కన్వీనర్ దేరంగుల నారాయణ మోటుకు శివ కొత్తపల్లి సీనప్ప గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డన్న దేవుడు నాగరాజు వీరికి సంఘీభావంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మనోహర్ రెడ్డి మండల నాయకులు అశ్రఫ్ అలీ రఘునాథ్ పాల్గొన్నారు.

జాతిపిత మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలి : జడ్జ్ కె.లతా

విశాలాంధ్ర-నందలూరు :: మండ లంలోని జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు జూని యర్ సివిల్ జడ్జ కె.లతా ఆధ్వర్యంలో కోర్టు ఆవరణ నందు స్వచ్ఛ్ హే సేవా కార్యక్రమ మును నిర్వహించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు కోర్టు ఆవరణ నందు స్వచ్ఛ్ హే సేవా కార్యక్రమమును నిర్వహించడం జరిగిం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదు లు దాసరి నరసింహులు, క్రిష్ణారెడ్డి, హస్తవరం ఆనందకుమార్, కోర్టు సిబ్బంది పీరా తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తాదాన శిభిరం విజయవంతం

విశాలాంధ్ర -సుండుపల్లి: మండల కేంద్రం మొహమ్మది యా మస్జిద్ నందు సంఘ సేవకులు అహ్మద్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. 30 మంది యువకులు స్వచ్ఛందంగా ముం దు కు వచ్చి రక్తదానం చేశారని నిర్వాహకుడు డా. సయ్యద్ అహ్మద్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో మౌలానా ముహమ్మద్ అలీ జామయి, ముజీబుర్రహ్మాన్ ఆలియావి , అబ్దుల్ రహమాన్ ఆలియావి, షంషీర్, బాషా, ఖాలిద్, అహద్, అబ్దుల్ హమీద్, ఫాజల్, అబ్బాస్, అశ్వాక్, రియాజ్, రజ్జాఖ్, జాకీర్,ఫుజెల్, శ్రీను, నదీమ్, ఫయాజ్,షబ్బీర్, ముఖ్తియార్, టెక్నీషియన్స్ ప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీకి ఘననివాళులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: అడుగుజాడల్లో నడవాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీ ల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీపీ కార్యాల యంలో స్వాతంత్ర సమరయోధుడు మహాత్మ గాంధీ 154 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీ దస్తగిరి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, వార్డు మెంబర్ సైమన్, రవి ఆచారి, శ్రీధర్ రెడ్డి,మానవతా సభ్యులు ప్రసాద్ యాదవ్ ,బాలసుబ్రమణ్యం, అబ్దుల్ నబీ,శివయ్య ,బాబ్జాన్, రంగారెడ్డి ,నారద ,రామాంజనేయులు, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడి మహిళ మృతి

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని గోరాన్ చెరువు పంచాయతీ బండి వాండ్ల పల్లెకు చెందిన బండి నాగిరెడ్డి భార్య బండి సాలమ్మ, (45) ఆదివారం రాత్రి బావిలో పడి మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. వారి కథనం మేరకు వివరా లలోకి వెళితే భర్త మద్యానికి బానిస కావడంతో ఎంత చెప్పినా వినలేదన్న కారణంతో మనస్తాపం చెంది ఆదివారం రాత్రి పల్లెకి సమీపంలోని బాయి లో పడి మృతి చెందిందని తెలిపారు.బావిలో పడిన విషయాన్ని గ్రామ ప్రజల ద్వారా తెలుసుకున్న కుటుంబ సభ్యులు బావి దగ్గరికి వెళ్లి మృతదేహాన్ని వెలికి తీశారు. తర్వాత పోలీసులకు సమాచారం అందించారని తెలిపారు. ఈ మేరకు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై వెంకట శివ కుమార్ తెలిపారు.

జగన్ దిగిపోయే దాకా పోరాటం ఆగదు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సైకో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి దిగి పోయేదాకా పోరాటం ఆగదు అని ,జాతి పిత మహాత్మా గాంధి గారు చూపించిన మార్గం లోనే నిరసన కార్యక్రమాలు చేపడతామని మాజీ శాసనసభ్యులు రాయచోటి టిడిపి ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి గారు విమర్శించారు. రాయచోటి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో చేపట్టిన సత్యాగ్రహ దీక్ష ను మొదటగా జాతి పిత మహాత్మా గాంధి గారి జయంతి పురస్కరించుకొని గాంధి గారి పటానికి పూల మాల వేసి ప్రారబించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు రోడ్ షోలకు , నారా లోకేష్ యువగలం పాదయాత్రకు ప్రజలు నీరాజనం పడుతుండగా చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కక్ష కట్టి చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు నమోదు చేయించి జైలుకు పంపారన్నారు. ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. 2024 ఎలక్షన్స్ లో తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పగ్గాలు చేపట్టడం ఖాయమన్నా రు. ఈ కార్య క్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్బాషా, రాయచోటి రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి నిస్సార్ అహ్మద్ , మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి గారు , సత్యారెడ్డీ ,నాగేశ్వర నాయుడు , పార్థసారథి రెడ్డి , రాఘవ, వాసు, రామకృష్ణ గౌడ్, మహబూబ్ బాషా, బాబు రెడ్డి, రమేష్ రెడ్డి, రియాజ్, చిన్నావుల వెంకటరమణారెడ్డి, సుబ్బయ్య నాయుడు, ప్రభాకర్ రెడ్డి ,ఆంజనేయులు, నాయక్, రమేష్, బాబు, శ్రీనివాసులు రెడ్డి, పెంచల్ రెడ్డి, సహదేవరెడ్డి, మహబూబ్ బాషా, ముబారక్, రవిశంకర్ రెడ్డి, కేశవులు, రాఘవేంద్ర, జయరాం రెడ్డి, పెద్దరెడ్డెయ్య యాదవ్, రామాంజనేయులు యాదవ్, మంజూర్, మహబూబ్ పీర్ , శ్రీను, నాగయ్య, రియాజ్, అల్లాబకాస్ ,ఇస్మాయిల్, సహదేవ ,ప్రసాద్, హజరత్, రవి, శివ, కరుణాకర్ మరియు నియోజక వర్గం లోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

భరతజాతి గుండె చప్పుడు మహాత్మా గాంధీ: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: భరతిజాతి గుండె చప్పుళ్ళు అయిన మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల అడుగు జాడ ల్లో ప్రతిఒక్కరూ నడ వాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు.సోమవారం మహాత్మాగాంధీ, మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా కలెక్టరేట్ వద్ద ఉన్నగాంధీజీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పబ్బిశెట్టి సురేష్ కుమార్ తదితరులుతో కలసి కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. గాంధీజీ విగ్రహానికి శ్రీకాంత్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ, మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్, జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహ మ్మద్ ఖాన్, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన మోహన్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ అలీ నవాజ్,ఆసీఫ్ అలీఖాన్, ఫయాజ్ అహమ్మద్, రౌనక్, గౌస్ ఖాన్, బిసి సెల్ విజయ భాస్కర్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బజ్జుబాబు, జానం రవీంద్ర యాదవ్,ఎస్ డి హెచ్ ఆర్ విద్యాసంస్థల అధినేత హరినాధ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, నేలపాటి వెంకటేష్, అమీర్, ముదిరాజ్ యువసే అధ్యక్షుడు విక్కీ దేవేంద్ర,జావీద్, కో ఆప్షన్ హజరత్ ఖాదర్ వలీ, నవాజ్ క్రిష్, కనపర్తి చెన్నారెడ్డి, కలకడ మియా,పొదలపల్లె అశోక్ ,ఆర్యవైశ్య సంఘ నాయకులు కూనా కృష్ణదేవరాయలు, కార్యదర్శి కేపీఎల్ సత్యనారాయణ , సుబ్రహ్మణ్యం, సుధాకర్, బాలాజీ, మనోజ్, రమేష్, కూన విజయ్ కుమార్ ,రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ బాటలోనే మన జగనన్న పయనం: సర్పంచ్

విశాలాంధ్ర-పీలేరు: గ్రామ స్వరాజ్యంతోనే అభివృద్ధి సాధ్యమని గాంధీజీ ఆశయ బాట లోనే మన జగనన్న పయనమని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలోని పెద్దిరెడ్డి సమావేశపు మందిరంలో పీలేరులోని అయిదు సచివాలయ సిబ్బందిలకు సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత గాం ధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ జగనన్న ప్రవేశపెట్టే ప్రతి సన్క్షమ పధకాలను అర్హులైన వారికీ అందేట ట్లు చేయాలని సర్పంచ్ హబీబ్బాషా సచివాలయ సిబ్బందికి తెలియపరిచారు.

స్వచ్ఛతపై దృష్టి సారించాలి : సివిల్ జడ్జి ఎన్. గాయత్రి

విశాలాంధ్ర-పీలేరు:- స్వచ్ఛ- స్వచ్ఛతే మార్గమని సివిల్ జడ్జి ఎన్. గాయత్రి పేర్కొన్నా రు. పీలేరు కోర్టు ఆవరణంలో హైకో ర్టు ఆదేశాల మేరకు మరియు జిల్లా కోర్టు చిత్తూరు వారి ఆదేశాల మేరకు అక్టోబర్ 2న మూడు రోజులుగా స్వచ్ఛత హై సేవ అనే కార్యక్రమాన్ని కోర్టు ఆవరణంలో పరిశుభ్రంగా ఉంచుకోవడానికి కోర్టు సిబ్బంది తమ కోర్టు పరిసరాలలో శుభ్రంగా చేసుకోవడం జరిగినదని తెలిపారు.మూడో రోజు పీలేరు కోర్టు ప్రధానపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్. గాయత్రి కోర్టు ఆవరణంలో ఉన్న పరిసర ప్రాంతాల్ని పరిశుభ్రంగా కోర్టు సిబ్బందితో మరియు మున్సిపల్ అధికారుల తో మరియు న్యాయవాదులతో పరిశుభ్రంగా చేయడం జరిగినదని తెలిపా రు. ఇలా చేయడం వల్ల మన పర్యావరణాన్ని ఆవరణం పరిశుభ్రంగా ఉండటంతో పాటు మన ఆరోగ్యం కూడా బాగుంటాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కోర్టు సిబ్బంది పంచాయతీ కార్యాలయం సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-నందలూరు : మం డలములోని నాగి రెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పంచా యితీ సర్కిల్లో అన్న మయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమిర్, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు యంబలూరు నరసింహస్వామి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీజీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. తొలు త మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బిసి నాయకులు హిమగిరినాథ్ యాదవ్, హెచ్. నాగరాజారావు, వేపగుంట సాంమాస్, కమల్ భాష, అజమత్ అలీ, గురు ప్రసాద్, కె. గంగిరెడ్డి, కె. శ్రీనివాసులు, గుండ్లూరు సుబ్రహ్మణ్యం, కాయల గిరిబాబు, బెస్త సుబ్రహ్మణ్యం, టి. పెంచలయ్య, సివి నరసింహులు, వి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మానవతా ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: గాంధీ జయంతి సందర్భంగా లక్కీరెడ్డిపల్లి మానవతా సేవాసంస్థ ఆధ్వర్యంలో గాంధి ఫోటో కు పూలమాల వేసి ఘన నివాళులు హార్పించారు అనంతరం లివర్, కిడ్నీ సమస్యలు తో బాధపడు తున్న వ్యక్తి కి 6000/- సహాయం అందించారు బి శ్రీ నివాసులు ఆచారికి కు మానవతా సేవాసంస్థ 3000/- వై. ప్రసాద్ యాదవ్ 1000/- వి వి రమణారావు 1000/-యమ్.రాముడు 1000/- మొత్తము 6000/- చెక్ ను వైద్య ఖర్చులు నిమిత్తం అందించిన కేంద్ర కమిటీ సభ్యులు వై. ప్రసాద్ యాదవ్, చైర్మన్ ఏ. యస్. బాలసుబ్రమణ్యం, అధ్యక్షులు వి వి రమణారావు, కార్యదర్శి యమ్ డి రాముడు, కోశాధికారి పి . రవికుమార్, మానవతా జిల్లా కార్యదర్శి ఆర్ శివయ్య,డైరెక్టర్ వి రాజారెడ్డి,జ జోనల్ అధ్యక్షులు ఇ .వి. కృష్ణ చైతన్య రెడ్డి,అడ్వైజర్ బి . రామాంజనేయులు, ఆచారి పాల్గొన్నారు.

మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-గాలివీడు: మండలం లోని, అర వీడు గ్రామం, దిన్నేమీద పల్లి హరిజనవాడ కు చెందిన మహిళ మరణించిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారికి రూ. 4116/- ఆర్థిక సాయం అందించడం జరిగినదని ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు.మృతి చెందిన మహిళా కుటుంబ సభ్యులకి ధైర్యం చెప్పి ఏ కష్టం వచ్చినా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమం లో రుద్ర గోపి, అమర్నాథ్ యాదవ్, ప్రసాద్, రమేష్, చిట్టి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆశయాలు నేటికీ ఆదర్శమే: ఎమ్మెల్సీ

గాంధీ ఒక సామూహిక శక్తి : జెవివి జిల్లా గౌరవ అధ్యక్షుడు రఘునాథరెడ్డి
జెవివి ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా ఫోటో ఎగ్జిబిషన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గాంధీజీ మరణించి 55 సంవత్సరాలు గడిచినా, ఇప్పటికీ ఆయన ఆశయాలు ఆదర్శప్రాయమని లిపశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం వి రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక ఐటీఐ సర్కిల్లో గాంధీ పార్క్ ఎదురుగా గాంధీ జయంతి సంద ర్భంగా పెద్ద చెప్పలి హై స్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు ఆర్ శ్రీనివాసుల రెడ్డి తయారుచేసిన 'గాంధీ జీవిత ఘట్టాలపై' జన విజ్ఞాన వేదిక, సైన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆయన ప్రారంభిస్తూ మాట్లాడారు. గాంధీజీ ప్రజల్ని సమీకరించి అహింసా పద్ధతుల్లో స్వాతంత్ర్యాన్ని సాధించాడని అన్నారు. ఆయన ప్రవచించిన సత్యాగ్రహం, గ్రామ స్వరాజ్యం నేటికీ ఆచరణీయ ఆదర్శాలని అన్నారు. జెవివి జిల్లా గౌరవా ధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సమాజం ఇప్పటికీ అసమ సమాజమని, సం స్థాగత మార్పులు అవసరమని అన్నారు. ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త ఐన్స్టీన్ గాంధీజీ గురించి చెప్పిన మాటలు వాస్తవాలని అన్నారు. ఎగ్జిబిషన్ ను టిడిపి అసెంబ్లీ నియో జకవర్గ ఇన్చార్జ్ ఆర్. మాధవి, సాయిబాబా, పవన్, భాష్యం కేఎస్ఆర్ఎం విద్యాసంస్థలకు సంబంధించిన వందలాదిమంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, నగరంలోని కాలేజీల లెక్చరర్లు, ఎన్సిసి క్యాడెట్లు పౌరులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ హేమలత, జన విజ్ఞాన వేదిక నేతలు డాక్టర్ సి ఓబుల్ రెడ్డి, శివరాం, కిరణ్ కుమార్, ప్రొ.వెంకట్రామిరెడ్డి, కుమారస్వామి, షామీర్ బాషా, మహేష్, కిరణ్, సుబ్బానాయుడు, సుబ్బరాయుడు, భరత్, గోపి జయవర్ధన్, నాయక్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శిగా కామ్రేడ్ కే.శివారెడ్డి ఎన్నిక హర్షనీయ్యం

విశాలాంధ్ర-మదనపల్లి: బీహార్ రాష్ట్రం బెగుసరై జిల్లా నందు సెప్టెంబర్ 28వ తేదీ నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు జరిగిన అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) 30వ జాతీ య మహాసభల నందు జాతీయ కార్యదర్శిగా ఏపీ రాష్ట్రానికి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కే.శివారెడ్డి ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి. విద్యార్థి ఉద్యమా లలో నిరంతరం పోరాటం చేస్తున్న కానాల శివారెడ్డి తిరుపతి ఎస్వీ జూనియర్ కళాశాల నందు ఇంటర్ చదువుతున్న సమ యంలో సభ్యులుగా చేరారు. జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలపై ఆందోళనలో పాల్గొన్నారు. ఎస్ వి ఆర్ట్స్ కళాశాల నందు డిగ్రీ చదువుతున్న సమయంలో 650 మంది విద్యార్థులను డిటైన్ చేయడాని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు ప్రమోషన్ కల్పిస్తూ ఉద్యమం విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు. గొప్ప చారిత్రిక నేపథ్యం కలిగిన బిటి కళాశాల ప్రైవేట్ వ్యక్తులచేతి నుండి కాపాడాలని, బిటి కళాశాలను ప్రభుత్వం స్వాధానం చేసుకోవాలని సంవత్స రం రోజులు సుదీర్ఘ పోరాటం నడిపి విజయం సాధించారన్నారు.ఎస్ వి ఆర్ట్స్ కళాశాల కార్యదర్శిగా , తిరుపతి నగర సహాయ కార్యదర్శిగా , ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులుగా, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా పనిచేసి ఉమ్మడి జిల్లాలో రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని నాయకత్వం వహించి బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉంటూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం నిర్వహిస్తున్నారు. జాతీయ మహాసభలలో దేశ వ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న మార్పులు, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం, విద్యను ప్రైవేటీకరణ ,కార్పొరేకరణ, కాషాయకరణ చేయడాని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాల నిర్వహించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కానా ల శివారెడ్డి జాతీయ కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల రాష్ట్ర సిపిఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి కె మురళి హర్షం వ్యక్తం చేశారు.

అంకురిత దీక్ష - అధినేతకు రక్ష

చంద్రబాబు మద్దతుగా పీలేరులో సత్యమేవ జయతే దీక్ష
ఎప్పటికీ న్యాయమే గెలుస్తుంది చంద్రబాబు కడిగిన ఆణిముత్యంల బయటికివస్తారు
- రాజంపేట నియోజకవర్గపార్లమెంటరీ అధికారిక టిడిపి ప్రతినిధి కోటపల్లి బాబు రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-పీలేరు: అన్యాయం, అక్రమాలు, తాత్కాలికంగా గెలిచిన చివరకు విజయం న్యాయనీదేనని చంద్రబాబుకు న్యాయం జరిగే వరకు నిరసన దీక్షలు కొనసాగిస్తుంటాయని పీలేరు టిడి పి క్రియశిలక సభ్యులు,రాజంపేట నియోజకవర్గ పార్లమెంటరీ అధికారిక ప్రతినిధి కోటపల్లి బాబు రెడ్డి వెల్లడించారు. తిరుపతి రోడ్డులోని సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణములో చంద్ర బాబుకు మద్దతుగా ఒకరోజు దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కోటపల్లి బాబు రెడ్డి మాట్లాడుతూ మచ్చలేని నాయకుడు చంద్రబాబును అరెస్టు చేసి ప్రభుత్వం పెద్ద తప్పు చేసిందని ఆ తప్పుకు తగిన శిక్ష రానున్న ఎన్నికలలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. అధికార పార్టీ అక్రమాలకు సామాజిక మాధ్యమాల ద్వారా అడ్డుకోవడమే కాదు చంద్రబాబుకు న్యాయం జరిగే వరకు సాంకేతిక సైన్యం అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన అంతమవ్వాలని మళ్లీ చంద్రబాబు సారథంలో ప్రగతి పూలు పూయాలని అన్నారు. అక్రమ కేసులని బనాయించిన న్యాయమే చివరకు గెలుస్తుందన్నారు. వైకాపా ప్రభుత్వ కక్ష సాధింపు వైఖరిని ప్రజలకు వివరించేలా వినూత్న ప్రదర్శనలు సైతం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. సోమ వారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దీక్ష చేసి విరమించారు. ఈ దీక్షలో పీలేరు టిడిపి శ్రేణులు నాయకులు టిడిపి కార్యకర్తలు నల్లారి అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని మద్దతును నిరసనను వ్యక్తపరిచారు.

మద్యపాన నిషేధం అమలు చేయాలి

గాంధీ చిత్రపటానికి వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

విశాలాంధ్ర - మైదుకూరు : గాంధీ జయంతి సందర్భంగా మైదుకూరు పార్టీ కార్యాలయం నందు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. తదుపరి 2019లో మన రాష్ట్ర ప్రభుత్వం మద్యపాన నిషేధము దశలవారిగా పూర్తిగా అమలు చేద్దామని హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు మద్య పానం నిషేధం అమలు జరగలేదు పాత బ్రాండ్లు ఏవి లేవు అన్ని కొత్త బ్రాండ్లు వాటిని ప్రజలు కొనుగోలు చేసి మద్యం సేవించడం వల్ల కిడ్నీ లివర్ ఇలా మొదలగు అనారోగ్య బాధి తులుగా జనాలు మారుతున్నారు కాబట్టి తక్షణమే మద్యపాన నిషేధం అమలు చేయాలని మహాత్మా గాంధీ చిత్రపటానికి వినతిపత్రం ఇచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా చౌడేశ్వరి నగర్ బద్వేల్ రోడ్డు చేనేత కార్మికుడైన శ్రీ జగన్ సిల్క్స్ యం రాజేష్ వద్ద చేనేత వస్త్రాలను కొనుగోలు చేసిన మన భారతీయ జనతా పార్టీ మైదుకూరు నియోజవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరా యుడు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామకృష్ణ బీపీ ప్రతాపరెడ్డి రాజమో హన్ రెడ్డి ఓబులేష్ సుధాకర్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రపంచ దేశాలలో మద్దతు



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు గాంధీ జయంతి సందర్భంగా మంగళగిరిలో నారా భువనేశ్వరి అమ్మ చేపట్టిన నిరాహార దీక్షకు మద్దతు తెలుపుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్య క్షులు అచ్చంనాయుడు చేపట్టిన దీక్షకు మద్దతు తెలుపుతూ టిడిపి కడప జిల్లా ప్రధాన కార్య దర్శి వికాస్ హరి మీడియాకు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలకు చేసిన మేలు ఏ ఒక్కరు మర్చిపోరున్నారు. ఆంధ్రప్రదేశ్ అన్ని విధాల అభివృద్ధి చెంద డానికి రాష్ట్రానికి పరిశ్రమలు రావడానికి ఎంతో కృషి చేశారన్నారు సాఫ్ట్వేర్ రంగం ఆంధ్ర ప్రదేశ్లో అడుగుపెట్టి ఎంతో మంది యువత లక్షల రూపాయల్లో జీతాలు తీసుకుంటూ వారి సొంత కాళ్లపై నిలబడ్డారంటే అది చంద్రబాబు చేసిన కృషి అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్లో జగన్మోహన్ రెడ్డిని ఏ ఒక్కరూ నమ్మరని మళ్ళీ ఎన్నికల్లో ఓడిపో తామనే భయంతోనే కక్ష పూరిత రాజకీయాలు చేశారని ప్రజలు వీటన్నింటిని గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ చంద్రబాబుకు మద్దతు తెలిపేందుకు రాష్ట్రవ్యా ప్తంగా చేపడుతున్న దీక్షలకు మద్దతు తెలుపుతున్నారని తెలిపారు.

మైదుకూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - మైదుకూరు : అమ్మవారి శాలలో జాతిపిత మహాత్మాగాంధీ వేడుకలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ చిత్ర పటానికి కొబ్బరికాయ కొట్టి పూల మాల వేసి నివాళి అర్పిం చారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సభ ఉ పాధ్యక్షులు యలవలి హరికిషన్ మాట్లాడుతూ, హింసకు తావు లేకుండా అహింసా మార్గంలో నడిచిన వ్యక్తి గాంధీ ప్రతి ఒక్కరు ఆయన ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివి సునీల్ ఎలిశెట్టి ప్రసాద్ దరిశా శ్రీని వాసులు శంకురి రమణయ్య పల్లె వెంకటేశ్వర్లు పబ్బతి వేణు చిలంకూరి మారుతి పేరూరు రాము మల్లిపెద్ది హరినాథ్ సగలా సునీల్ నిమ్మలిశెట్టి సతీష్ పాల్గొన్నారు.

ఆదర్శవంతమైన గాంధీ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి

గాంధీ జయంతి వేడుకలో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : అహింసా, శాంతి, స్నేహ భావాలు మానవత్వాన్ని పరిమళింపజేస్తా యని, ప్రపంచానికే ఆదర్శవంతమైన గాంధీ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ స్పందన హాలులో డిఆ ర్వో గంగాధర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన మహాత్మాగాంధీ జయంతి వేడు కలకు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు జేసీ గణేష్ కు మార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళు లర్పించారు. అనంతరం వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం, జాతి ఉనికి కోసం ప్రతి ఒక్కరూ నాయకులుగా పనిచే యాల్సిన అవసరం ఉందన్నారు. నేర్చుకోవాలనే జిజ్ఞాస ఉంటే ఎన్ని అవరో ధాలు ఎదురైనా.. లక్ష్యాన్ని అనతి కాలంలోనే అందుకునే అవకాశాలు చేరువవు తాయన్నారు. మహాత్మా గాంధీని జాతిపి తగా జాతి మొత్తం పిలుస్తోందంటే.. ఆయన యావత్ భారత జాతికి కల్పించిన స్వేచ్ఛా జీవితమే ప్రతీక అన్నారు. కుల, వర్గ, మత బేధాలను వీడి స్నేహ పూర్వక స్వేచ్ఛా వాతావరణాన్ని పెంపొం దించాలన్నారు. గాంధీజి కలలు కన్న సామ్రా జ్యం.. ఇపుడు మన కళ్ళముందే ప్రత్యక్షంగా కనిపిస్తోందన్నారు. గ్రామ సచివా లయ వ్యవస్థతో ప్రజల ముంగిళ్ళకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగుదేశం వీరాభిమానిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, నంద్యాల కొండారెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు : కదిరి నియోజకవర్గం, గౌరపల్లెకు చెందిన తెలుగుదేశంపార్టీ కార్యకర్త తాతం సతీష్ (21) అనే యువకుడి కుటుంబం తనతాతల కాలం నుండి తెలుగుదేశంపార్టీకి వీరాభిమానులు గత నెల మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసనగా కదిరి నుండి సైకిల్ తొక్కుతూ రాజ మండ్రి సెంట్రల్ జైలుకు చేరుకొని అక్కడి అధికారులను చంద్రబాబుని కలవాలని అడగగా వారు నిరాక రించడంతో తిరుగు ప్రయాణంలో చిలకలూరిపేట సమీపంలో ఆటో ఢీకొట్టడంతో అతని సైకిల్ నిజ్జును జ్జయినది. ఆ ఇబ్బందులతో ప్రొద్దుటూరు చేరుకున్న అతను తెదేపా తెలుగు యువత కడప పార్లమెంటరీ కార్యనిర్వహణ కార్యదర్శి కానుపురి రామనాయుడుని సంప్రదించగా సదరు విషయాన్ని నిరాహారదీక్షలో ఉన్న స్థానిక మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, నంద్యాల కొండారెడ్డికి తెలియ జేయగా వారు అతనికి పార్టీ పట్ల, నారా చంద్రబాబునాయుడు పట్ల ఉన్న అభిమా నాన్ని అభినందిస్తూ అతనికి నూతన సైకిల్ ను ఇప్పించి ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఐచ్చుల పుల్లయ్య , మాజీ మున్సి పల్ చైర్మన్ఆసం రఘురామిరెడ్డి , తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వేమారెడ్డి అన్నదాన సత్రం నూతన అధ్యక్షులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రం పరిధిలో ఉన్న శ్రీ మహాయోగి వేమా రెడ్డి సంక్షేమ నిత్య అన్నదాన సేవా సమితి నూతన అధ్యక్షులుగా ఎన్నికయ్యారు పెద్దిరెడ్డి గంగి రెడ్డి మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ రాష్ట్ర లజిల్లాల నుండి బ్రహ్మంగారిని దర్శించుకునేందుకు భక్తులు వస్తారని కులమతాలకు అతీతంగా భోజన ాలను అందించాలని వారికి వసతులు కూడా కల్పించాలని కూడా అభివృద్ధికి కృషి చేయాలని ఆయన వారికి సూచించినట్టు తెలిపారు. కార్యక్రమంలో పెద్దిరెడ్డి రఘునాథరెడ్డి, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, చెన్నూరునిరంజన్రెడ్డిదువ్వూరువైఎస్ఆర్సిపినాయకులు ఇరగం రెడ్డి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

ఎపియుడబ్ల్యూజె ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం

విశాలాంధ్ర-గాలివీడు:తక్షణమే జర్నలిస్టులసమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు గాలివీడు మండలంలో జర్నలిస్టుల యూనియన్ సభ్యులు గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం జర్నలిస్టుల సమస్యలపై గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్ళుగా రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాలేదని, అడ్డగోలు నిబంధనల కారణంగా అక్రిడిటేషన్ జారీ అరకొరగా జరిగిందన్నారు. దాదాపు పన్నెండు వేలమంది అర్హులైన జర్నలిస్టులు అక్రిడిటేషన్ పొం దలేక పోయారన్నారు.హెల్త్ కార్డుల పరిస్తితి కూడా అధ్వాన్నంగా తయారైందని, ప్రమాదబీమా పథకం పూర్తిగా అటకెక్కిందన్నారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల మంజూరు కోసం ప్రత్యేక పథకం తీసుకు వస్తానని ముఖ్యమంత్రి మన యూనియన్ కు ఇచ్చిన హామీ ఒక్కఅంగుళం కూడా ముందుకు వెళ్ళలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనాతో మృతిచెందిన జర్నలిస్ట్ కుటుంబాలకు 5 లక్షల ఆర్థిక సహాయం జీఓ అమలును నిలిపి వేయడంతో పాటు, దానికి ప్రత్యామ్నాయంగా మెరుగైన సహాయం చేద్దామని అంటూ చెప్పిన ప్రభుత్వ పెద్దలహామీ కూడా అలాగే మూలన పడివుందన్నారు. జర్నలిస్టులపై పలు జిల్లాల్లో దాడు లు జరిగాయి. పైగా జర్నలిస్టులపై అక్రమకేసులు బనాయించారు. ఈసమస్యలను పౌరసమాజం దృష్టిలో ఉంచేందుకు సమస్యల పరిష్కారం కోసం సేవ్ జర్నలిజం డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

ఉపాధి పనులు గుర్తింపుపై గ్రామసభ

విశాలాంధ్ర-అట్లూరు : 2024-25 ఆర్థిక సంవ త్సరానికి గాను మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు గుర్తింపు సంబందించి అట్లూరు సర్పంచ్ ఎల్లమ్మ అధ్యక్షతన సోమవారం అట్లూరు స్త్రీ శక్తి భవన్లో గ్రామసభ నిర్వహించారు. అనం తరం గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ అహింసే యుధంగా చేసుకొని స్వాతంత్ర్య సంగ్రా మాన్ని జయించిన యోధుడని భారతావనిని ఏకతాటిపై తెచ్చి స్వాతంత్ర్యం సిద్ధించే వరకు శ్రమించి అనేకసార్లు జైలు పాలైన అవిశ్రాంతంగా స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల ఎంపీపీ ఇన్చార్జి పోతిరెడ్డి రెడ్డయ్య, ఈసీ సుధాకర్, టెక్నికల్ అసిస్టెంట్ ఓబుల్రెడ్డి, పంచాయతీ సెక్రటరీ సుబ్బరాయుడు, ఫీల్డు అసిస్టెంట్ నారాయణ, సుబ్బరాయుడు, అగ్రహారం నరసారెడ్డి, వాలంటీర్లు, మేట్లు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో వినూత్న పద్ధతిలో టీడీపీ నిరసనలు

విశాలాంధ్ర-బద్వేల్ : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం బద్వేల్ ఎమ్మెల్యే విజయమ్మ, యువ నేత రితీష్రెడ్డి ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు చేతికి సంకెళ్లు వేసుకొని కళ్లకు గంతలు కట్టుకొని వినూ త్నంగా నిరసన తెలిపారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా బద్వేల్ నాలుగు రోడ్ల కూడలిలో వినూత్న రీతిలో నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకేష్ జిందాబాద్ చంద్రబా బును విడుదల చేసే వరకు తమ దీక్షలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల పార్టీ అధ్యక్షులు అమరనాథరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు జయకృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రుషికేశవ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మహేశ్వర్రెడ్డి, సీనియర్ నాయకులు కేవి సుబ్బారెడ్డి, వెంగల్రెడ్డి, శివయ్యస్వామి, కొంకుల రాంబాబు, మద్దిక పుల్లారెడ్డి, బోవిళ్ల నరసింహారెడ్డి, నరసరెడ్డి, అరవ రామసుబ్బారెడ్డి, నాగభూషణం, నవీన్రెడ్డి, సంజీవ్, అయ్యవారయ్య పాల్గొన్నారు.

మద్యం తాగి అనారోగ్యంతో ఉన్నవారికి పరామర్శ : బిజేవైఎం నేతలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి ఆదేశాల మేరకు సోమ వారం కడప రిమ్స్ ప్రభుత్వ హస్పిటల్ నందు జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి సంద ర్భంగా ఆంధ్రప్రదేశ్ లో మద్యపాన నిషేధం చేయాలని, అలాగే మద్యం తాగి అనారోగ్యంతో లివర్ సమ స్యతో బాధపడు తున్న వారిని పరామర్శించి బ్రెడ్, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మన విజయ్, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి పవన్ కుమార్, బీజేవైఎం నాయ కులు సురేంద్ర ,శ్రీకాంత్,చంద్రరెడ్డి,రాంప్రసాద్రెడ్డి,కళ్యాణ్, ఓబీసీ మోర్చా ప్రభు తదితరులు పాల్గొన్నారు.

యోగతో ఆరోగ్యం-రెండవ బ్యాచ్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర-పీలేరు: యోగ వల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా హుషారు, ఉల్లాసంగా ఉంటారని అలాగే రెండవ బ్యాచ్ కు ఆహ్వానం కోరుతున్నామని షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.వి.ఎస్ లక్ష్మి పేర్కొన్నారు.షీ దివ్య యోగ విద్యాలయము పీలేరు మరియు వ్యాస యూనివర్సిటీ బెంగళూరు వారి ఆధ్వర్యంలో రెండవ బ్యాచ్ యోగ ఇన్స్ట్రక్టర్ కోర్స్ (వైఐసి) కు దరఖాస్తుల ఆహ్వానం.మొదటి బ్యాచ్ వై ఐ సి కోర్సును ఆంధ్రప్ర దేశ్ నలుమూలల నుంచి వచ్చిన యోగాభిలాషులతో విజయవంతంగా పూర్తి చేసుకునిపి వి ఎస్.లక్ష్మి తెలిపారు.ప్రస్తుతం రెండవ బ్యాచ్‌ను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని అక్టోబర్ 1వ తేదీ నుండి అడ్మి షన్లు ప్రారంభమవుతున్నాయని షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.వి.ఎస్ లక్ష్మి పత్రికా ముఖంగా తెలియజేశారు ఈ కోర్సుద్వారా యోగాలోని వివిధ రకాల ఆసనాలు ప్రాణాయామాలు ధ్యాన పద్ధతులు రిలాక్సేషన్ టెక్నిక్స్ మొదలైన యోగ విద్యలో ఉన్నటువంటి అనేక మెలకువలు నేర్చుకుని తాము ఆరోగ్యాన్ని పొందడమే గాక తమ పరిసర ప్రాంతాల్లో తయారు చేసే క్రమంలో భాగంగా అనేకమంది మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకుని ఈనెల చివరిలో పరీక్షలకు హాజరవుతున్నారని అదేవిధంగా ఈనెల 1వ తేదీ నుంచి రెండవ బ్యాచ్ కొరకు నమోదు చేసుకోవచ్చని పదవ తరగతి పాసైన ప్రతి ఒక్కరూ ఈ కోర్సు కు అర్హులేనని తెలియజేశారు అందరికీ సౌకర్యవంతంగా ఉండేలాగా ప్రతి శని మరియు ఆదివారములు ఈ శిక్షణా తరగతులు ఉంటూ మూడు నెలలు పూర్తి అయిన తర్వాత పరీక్షలని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు ఈ పరీక్షలు ప్రాక్టికల్ మరియు తీయరీ రెండు విధానాలలో షీ దివ్య యోగ విద్యాలయం వారు మరియు వ్యాస యూనివర్సిటీ వారు నిర్వహిస్తారని అనంతరం ఈ కోర్సు ద్వారా పొందే సర్టిఫికెట్ వలన అనేక లాభాలు ఉన్నాయని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు కలిగిన వ్యాస యూనివర్సిటీ సర్టిఫికెట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా పాఠశాలల లో కళాశాలలో ఆసుపత్రులు ఇంకా అనేక రకాల సంస్థలలో యోగ విద్య యొక్క అవసరం చాలా ఉందని యోగ ఇన్స్ట్రక్టర్ గా పనిచేసే చక్కటి అవకాశం కలదని తద్వారా ఆరోగ్యం మరియు ఉపాధి రెండు లభిస్తాయని అన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా షీ సంస్థ నిర్వాహకులు న్యాయ సలహాదారులు డాక్టర్ రాయల సుధాకర్ రాయలు తెలియజేశారు .9059676789,9948244442 సంప్రదించాలని కోరారు.

వాసవి క్లబ్ గ్రేటర్ , వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీజీకి ఘన నివాళి

విశాలాంధ్ర-పీలేరు: వాసవి క్లబ్ గ్రేటర్ మరియు వాసవి కపుల్స్ క్లబ్ పీలేరు సంయుక్తంగా సోమవారం మన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ . ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పీలేరు క్రాస్ రోడ్స్ కూడలిలో గల మహాత్మా గాంధీ విగ్రహము వద్ద ఆ మహానుభావుడిని స్మరించుకొని పూలమాలను సమర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పామిడి నాగరాజు డిస్టిక్ వైస్ గవర్నర్ సోమిశెట్టి సురేష్ బాబు జోన్ చైర్పర్సన్ పామిడి జయచంద్ర వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్ బాబు సెక్రటరీ ఆమూరు శివపనేష్ ట్రెజరర్ కొత్త మాసి గోవర్ధన ప్రసాద్ వాసవి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఆమూరి మహీధర్ సెక్రటరీ బొగ్గరపు వెంకట సురేష్ ట్రెజరర్ ఆమూరు శంకర్నాథ్,బాలసా వేణుగోపాల్ రేవూరి సుధీర్ పామిడిమల్లికార్జున,బాలసుబ్రమణ్యం రాచపల్లి శ్రీనివాసులు సి. ఆర్ . రాజేష్ మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినదని తెలిపారు.

చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా సత్యమే వజయతే దీక్ష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు నగరంలోని జిల్లా గ్రంధాలయం పక్కన ఒకరోజు సత్యమే వజయతే దీక్షలో పాల్గొన్న పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి, కడప టిడిపి ఇంచార్జ్ మాధవి రెడ్డి, జనసేన కడప ఇంచార్జ్ సుంకర శ్రీనివాసులు లను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల టిడిపి నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది ఏకపక్షంగా పోలీసులు మాపైన దాడి చేసి మమ్మల్ని లేపే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజాద్ బాషా వేసే పన్నాగాలు, ప్రభుత్వం చేసే వ్యతిరేక చర్యలకు ఇక్కడ ఎవరూ భయపడరు అన్నారు. ఈ దీక్ష విరమించేది ఏమి ఉండదనీ సాయంత్రం వరకు చంద్రబాబు నాయుడు, నారా భువనేశ్వరికి మద్దతు ఇవ్వడం జరుగుతుందనీ అన్నారు. ఎవరైనా శాంతియుతంగా నిరసనలు చేసే హక్కు ఉందనీ అన్నారు. అంజాద్ బాషా కడప కు ఏమైనా జాతిపిత అనుకుంటున్నాడా దుర్మార్గాలు దౌర్జన్యాలు చేయమని అంజాద్ భాష ఏమైనా మెసేజ్ చేస్తున్నాడా భారతదేశంలో పుట్టినందుకు శాంతియుతంగా నిరసనలు చేసే మా హక్కు అన్నారు. ఈ సత్యమేవ జయతే దీక్షలకు ఆపే హక్కు ఎవరికీ లేదు.ప్రజలందరూ గమనిస్తున్నారు అంజాద్ భాషకు చీ కొడతారు అన్నారు. అధికారులు ఎమ్మెల్యేలు ఉండేదే ప్రజల సంక్షేమం కోసం అనివారుతెలిపారుఈసత్యమేవజయతే దీక్షలను కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఉరి వేసుకుని బలవన్మరణం

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని సంబటూరు గ్రామంలో చెందిన పాపుగారి భాగ్యమ్మ (50) అనే మహిళ ఉరి వేసుకుని బలవన్మరణం చెందిందని స్థానిక ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు. మృతి చెందిన మహిళ నివాసానికి స్థానిక సిఐ వలయ అధికారి రామకృష్ణారెడ్డి చిన్న పెద్దయ్య లు మృతికి గల కారణాలను పరిశీలించారు మృతురాలు నివాసంలో ఎవరూ లేని సమయంలో ఫ్యాను వుక్కు కు చీరతో ఉరివేసుకొని మహిళ బలవన్మరణం. చెందిందని తెలిపారు. మృతురాలికి భర్త ఇద్దరు ఆడపిల్లలు ఒక అబ్బాయి. ఉన్నారని మృతురాలి కూతురికి మూడు సంవత్సరాల క్రితం ఎర్రగుంట్ల నగరానికి చెందిన వ్యక్తి తో వివాహం జరిగిన కొద్ది రోజులకే మనస్పర్థలు రావడంతో పుట్టింటికి చేరిన కూతురు. ఎన్ని పంచాయితీ చేసిన కుదరకపోవడంతో కన్న కూతురి జీవితం నాశనం అవుతుందన్న మనస్థాపాన్ని గురై మృతి చెందినట్లు తెలిపిన బంధువులు. ఈ మేరకు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మృతి దేహాన్ని శవ పరీక్ష నిమిత్తం కడప రిమ్స్ కు తరలించారు పోలీసులు తెలిపారు.

బీరం ఇంట అంబరాన్నంటిన ఫౌండర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-చెన్నూరు : మనిషికి మరణం ఉంటుంది కానీ వారి ఆలోచనలకు మరణం ఉండదు. తనువు చాలించినా కూడా వారి ఆలోచనలు, ఆశయాలు ఎల్లప్పుడూ కీర్తిని ఘటిస్తూ, అందరి హృద యాలలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. అటువంటి ఒక ఉన్నతమైన వ్యక్తి బీరం శ్రీధర్ రెడ్డి. అతని కలల సాధానికి నిలయమే ఈ బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాల.నేడు శ్రీధర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అత్యంత వైభవంగా బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల ఆవరణలో ఫౌండర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా శ్రీమతి విజయలక్ష్మి డిప్యూటీ కమిషనర్ -సేల్స్ టాక్స్, బీరం శ్రీకాంత్ రెడ్డి ఓ.ఎస్.డి. విప్, పి.రామచం ద్రారెడ్డి రిజిస్ట్రార్ - సింహపురి యూనివర్సిటీ నెల్లూరు, డాక్టర్ సురేష్ సీనియర్ జర్నలిస్ట్- యోగివే మన యూనివర్సిటీ, కడప, ఖదీర్ ఎంపీడీవో -వి.ఎన్ పల్లి విచ్చేశారు. మొదటగా అతిథులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలిచి గొప్ప కీర్తి ప్రఖ్యాతలను పొందుతున్నారని అలాగే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయిలో ఉన్నత విద్యను అభ్యసించడానికి వీలుగా ఈ విద్యాసంస్థ అందుబాటులో ఉందని చెప్పారు. విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసి అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని మరియు ఉన్నత ర్యాంకులు సాధించడానికి యాజమాన్యం వారు వినూత్న ఆలోచనలతో నూతన సంస్కరణలతో, నిరంతర అధ్యాపకుల పర్యవేక్షణలో ముందుకు సాగుతున్నారని వారు తెలియజేశారు. ఇలాంటి గొప్ప విద్యాసంస్థలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉత్తమ పౌరులుగా నిలుస్తారని వాళ్లు తెలిపారు. ఫౌండర్స్ డే వేడుకలో కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్, స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ బీరం శ్రీధర్ రెడ్డి చిన్న వయసులోనే ఒక నగరంలోని అమెజాన్ బ్రాంచ్ కు సీఈఓగా ఎదిగి, నూతన ఆవిష్కరణలు గావించి ఎందరికో ఆదర్శ ంగా నిలిచారని, అలాగే రాబోయే తరంలోని విద్యార్థులందరూ ఇంకా మంచి విద్యను అభ్యసించి గొప్ప సంస్థలకు అధిపతులుగా నిలిచి అత్యున్నత స్థానంలో నిలవాలని, భవిష్యత్తులో రాబోయే తరాల వారిని ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దాలనే శ్రీధర్ రెడ్డి ఆలోచన మరియు ఆశయం. ఆ ఆలోచన, ఆశయ సాధనల రూపానికి ప్రతిబింబమే బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల మరియు కళాశాలలని ఈ వాటి అభివృద్ధి కోసం,శ్రీధర్ రెడ్డి ఆశయాల కోసం తాము నిరంతరం కొవ్వొత్తి లాగా కరిగి ఫలితాల విజయాన్ని జ్యోతిలాగా వెలిగిస్తామని వారు పేర్కొన్నారు.